18 సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
వ వసంతంలోకి ...
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
2 ఫిబ్రవరి 2025 | ఆదివారం | పేజీలు : 13

## కొడంగల్ ప్రాంత రైతుల త్యాగం నిలకట్టలైనది

● జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ● స్వచ్ఛందంగా తమ భూములను ఇండస్ట్రియల్ కారిడార్కు ఇచ్చిన పోలేపల్లి రైతులను సన్మానించిన కలెక్టర్ ● 38 మంది రైతులకు నష్టపరిహార చెక్కులు


కలెక్టర్,అధికారులతో పోలేపల్లి రైతులు.

మిగతా 3లో

# అంబేద్కర్ అందరివాడు

### గిరిజన తండాలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ చేయడం అభినందనీయం : కెటిఆర్

● దాస్య నాయక్ తండాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ ● మాజీ ఐటి శాఖ మంత్రి, టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ● పోరాట స్ఫూర్తిని నేర్పిన మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ● అంబేద్కర్ నిర్మించిన రాజ్యాంగ ప్రకారమే గ్రామపంచాయతీలుగా గుర్తింపు ● ంబేద్కర్ నిర్మించిన రాజ్యాంగంతో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రజా హక్కులను కాలరాస్తున్న కాంగ్రెస్ ● అబద్ధపు మాటలు చెప్పడంలో రేవంత్ రెడ్డి దిట్ట ● రైతు రుణమాఫీ ఉత్తదే...నిజంగా 2లక్షల రుణమాఫీ జరిగితే రాజకీయ సన్యాసం తీసుకుంటా .. ● కెసిఆర్ హిస్టరీ అయితే రేవంత్ రెడ్డి లాటరీ ● రేవంత్ రెడ్డి హనీమూన్ పీరియడ్ ముగిసింది ఇప్పుడైనా ప్రభుత్వాన్ని నడిపించు ● రాజ్యాంగ స్ఫూర్తితో ప్రభుత్వాన్ని అడుగడుగున అడ్డుకుందామని కేటీఆర్ పిలుపు


అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న కేటీఆర్, రాష్ట్ర నాయకులు


సమావేశంలో మాట్లాడుతున్న కేటీఆర్.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 01): అంబేద్కర్ ఒక వర్గానికి పరిమితం కాదని అంబేద్కర్ అందరివాడని బిఆర్ఎస్ మాజీ ఐటి శాఖ మంత్రి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. శనివారం కుల్క చర్ల మండల పరిధిలోని దాస్యా నాయక్ తండాలో సేవాలాల్ సేన మిగతా 3లో

# ఆర్టీసి నిర్వాకంతో

### ఇబ్బందులకు గురవుతున్న విద్యార్థులు

● నందిగామ మండలం నర్సప్పగూడకు ఉదయం 8-30గంటలకు చేరుకోవాల్సిన షాద్నగర్ డిపో పల్లెవెలుగు బస్సుకొరకు ఉదయం 10గంటల వరకు విద్యార్థినీ, విద్యార్థుల పడిగాపులు ● పాఠశాలల వేళలకు అనుగుణంగా పల్లెవెలుగు బస్సులు నడిపేలా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే వీర్లపల్లికి విన్నపం


పల్లె వెలుగు బస్సు కొరకు పడిగాపుల్లో నర్సప్పగూడ విద్యార్థినీ, విద్యార్థులు

నందిగామ, మేజర్న్యూస్ (ఫిబ్రవరి 01): ఆర్టీసి షాద్నగర్ డిపో అధికారుల నిర్లక్ష్యంతో పాఠశాలలకు, కళాశాలలకు వెళ్ళే పేద, మధ్యతరగతివర్గాల విద్యార్థినీ, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. నందిగామ మండలం నర్సప్పగూడ గ్రామానికి ఉదయం 8-30 గంటలకు చేరుకోవాల్సిన షాద్నగర్ ఆర్టీసి డిపోకు చెందిన పల్లెవెలుగు బస్సు ఉదయం 10 గంటలు దాటినా నర్సప్పగూడకు చేరుకోకపోవడంతో ఈ గ్రామం నుండి షాద్నగర్, శంషాబాద్, హైద్రాబాద్ లాంటి రూదప్రాంతాల్లోని పాఠశాలలు, కళాశాలలకు వెళ్ళేందుకు విద్యార్థినీ, విద్యార్థులు పెద్దసంఖ్యలో ఉదయం నుండి బస్టాప్ వద్ద వేచివున్నారు. తీరా పాఠశాలల ఆరంభ సమయం దాటి గంట గడిచినా బస్సు గ్రామానికి చేరుకోకపోవడంతో విద్యార్థులు ఇండ్లకు వెనుతిరిగారు. కాగా తమ గ్రామం నుండి మిగతా 2లో

## సామాన్య, మధ్య తరగతి వర్గాల కలలను సాకారం చేసేదిగా కేంద్ర బడ్జెట్

● బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్కా నర్సింహ్మారెడ్డి



రంగారెడ్డి జిల్లాప్రతినిధి, మేజర్న్యూస్ (ఫిబ్రవరి 01): కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన 2025-26 వార్షిక బడ్జెట్ సామాన్య, మధ్యతరగతి వర్గాల కలలను సాకారం చేసేదిగా ఉందని భారతీయ జనతాపార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొకాక నర్సింహ్మారెడ్డి అభిప్రాయ పడ్డారు. ప్రధాని నరేంద్రమోది నేతృత్వంలోని కేందర ప్రభుత్వం వికసిత్ భారత్ లక్ష్యంగా ముందుకు సాగుతున్నదనేందుకు ఈ బడ్జెటే నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. కేంద్ర బడ్జెట్పై శనివారం బిజెపి జిల్లా అధ్యక్షులు నర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ 2025-26 కేంద్ర బడ్జెట్ కేవలం లెక్కల పద్దు మాత్రమే కాదని, ఇది ప్రధాని నరేంద్రమోది దార్శనికత, దేశప్రజల స్వావలంబన, వృద్ధి, శ్రేయస్సుతో కూడిన వికసిత్ భారత్ నిర్మించే బడ్జెట్ అన్నారు. రైతు సంక్షేమం నుంచి మధ్యతరగతికి ఉపశమనం వరకు, మహిళలు, యువతకు సాధికారత కల్పించడం నుండి స్టార్టప్లకు ప్రోత్సాహం వరకు, మౌలిక సదుపాయాలు కల్పన నుండి పెట్టుబడులను ప్రోత్సహించడం వరకు, కేంద్ర బడ్జెట్ దేశంలోని ప్రతి ఒక్కరి కలను సాకారం చేసే దిశగా ఉందని తెలిపారు. మిగతా 2లో

# జిల్లాలో నిరంతర విద్యుత్ సరఫరాలకు చర్యలు

### రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్


ఎస్ఈ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

వికారాబాద్జిల్లాప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 01)ః రానున్న వేసవిలో జిల్లాలో నిరంతర విద్యుత్ సరపరాకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలంగాణా రాష్ట్ర శాసన సభా పతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శనివారము రానున్న వేసవిలో విద్యుత్ అంతరాయం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని అయన తెలిపారు. జిల్లాలో 3.5 కోట్లతో నిర్మించిన నూతన సుపరింటేన్డెంట్ ఇంజనీర్ విద్యుత్ కార్యాలయాన్ని ప్రాంభించారు. వికారాబాద్ జిల్లా నారాయణ పూర్ గ్రామము లో 2.43 కోట్లతో 33/11 కే వి ఉపకేంద్రము, మరియు జిల్లా సమీకృత కార్యాలయ సముదాయము లో 3.13 కోట్లతో 33/11 కే.వి. ఉపకేంద్రాలకు సంబంధించి శిలా పలాకాలను స్పెకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నారాయణ పూర్ గ్రామములో ఈ ఉప కేంద్రము ప్రారంభం అయితే త్రీ పేస్ విద్యుత్ తో పాటు గ్రామ రైతులకు ఎలాంటి అంతరాయం కలుగ కుండ ఇరవై నాలుగు గంటలు విద్యుత్ సరపరా అవుతుందని అయన అన్నారు. జిల్లా కల్లెక్ట్రేట్ కార్యాలయ ఆవరణలో ప్రారంభం అవుతున్న విద్యుత్ ఉప కేంద్రము ద్వార కార్యాలయాలకు మిగతా 3లో

## శంషాబాద్లో పాఠశాలలు పర్యవేక్షించిన జిల్లా విద్యాధికారి సురేందర్ రావ్





శంషాబాద్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 01) : శంషాబాద్ మండలం పరిధిలోని ముచ్చింతల్ ప్రాథమికోన్నత పాఠశాలలో రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ సుశీరందర్ రావు పర్యవేక్షించారు. పాఠశాల యందు అపార్ ఐడి సంబంధించి ప్రగతిని తెలుస్కోవడం తెలుసుకున్నారు. విద్యార్థులలో విద్యా ప్రమాణాలు పెంపొందించే అంశం లో ఎఫ్ ఎల్ ఎన్, ఎల్ ఈ పి కార్యక్రమం ప్రగతిని పర్యవేక్షించారు. మధ్యనా భోజనం అమాలు విషయంలో విద్యార్థుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. విద్యార్దులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని, పరిశుభ్రమైన పరిసరాలలో విద్యార్దులకు భోజనం అందించాలని విధిగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు క్రమం తప్పకుండా పరిశీలించాలని ఆదేశించారు. పాఠశాల ఆవరణలో సేంద్రియ ఎరువుల ద్వారా పెంచిన కిచెన్ గార్డెన్ ను పర్యవేక్షించారు.తదనంతరం కిచెన్ గార్డెన్ నిర్వహణ కోసం ఉపాధ్యాయుల చేపట్టిన కృషిని కొనియాడారు. ఖుషి ఫౌండేషన్ ద్వారా విద్యార్దులకు స్పోర్ట్స్ డ్రెస్, మైహోం సంస్థ ద్వారా విద్యార్దులకు బెల్ట్, టై,షూస్ విద్యార్దులకు అందించారు.

ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీ లక్ష్మణ్ నాయక్, మండల నోడల్ అధికారి, తొండుపల్లి కాంప్లెక్ ప్రధానోపాధ్యాయులు మధుకర్, పాఠశాల ప్రదానోపాధ్యాయురాలు సుశీల బాయి, ఉపాధ్యాయ బృందం మరియు ఖుషి ఫౌండేషన్ ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేతులమీదుగా మెకానిక్ యూనియన్ క్యాలండర్ ఆవిష్కరణ



శంషాబాద్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 01) 5 శంషాబాద్ మండల్ టూ వీలర్ మెకానిక్ అసోసియేషన్ తరపున హెచ్ఎమ్మార్ క్యాలెండర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. చేయడం జరి హైదరాబాద్ మేడ్చల్ మల్కాజ్గిరి రంగారెడ్డి హెచ్ఎమ్మార్ ప్రెసిడెంట్ అశోక్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ జగన్ గౌడ్, జనరల్ సెక్రటరీ నరేందర్ యాదవ్, ట్రెజరర్ మైపాల్ రెడ్డి, శంషాబాద్ ప్రెసిడెంట్ కాసుల వెంకటేష్ గౌడ్, గౌరవ అధ్యక్షులు బొబ్బిలి ఉమామహేశ్వరి, వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ షఫిక్, ట్రెజరర్ విజయ్ కుమార్, జనరల్ సెక్రటరీ మహేందర్, జైన్ సెక్రెటరీ అజీమ్, జైన్ ట్రెజరర్ స్వామినాథ్, ముక్తార్, హైమద్, దత్తు, ముంతాజ్ సుధాకర్, మరియు సీనియర్ మెకానిక్స్ సోదరులందరూ పాల్గొన్నారు.

## లక్ష డప్పులు,వేల గొంతులు కార్యక్రమానికి విజయ వంతం చేద్దాం

- ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు మద్దిలేటి మాదిగ - రాష్ట్ర ఉపాధ్యక్షులు క్యాసారం శంకర్ రావు



షాబాద్ మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 01 ) : శనివారం షాబాద్ మండలం కేంద్రంలో ఎమ్మార్పీఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జాతీయ ఉపాధ్యక్షులు మద్దిలేటి మాదిగ ,రాష్ట్ర ఉపాధ్యక్షులు, చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జి క్యాసారం శంకర్ రావు మాదిగ హాజరయ్యారు.లక్షల డప్పులు, వేల గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి మండలంలోని అన్ని గ్రామాల నుండి మాదిగలు అందరూ కలిసి కట్టుగా తరలి రావాలని పిలుపునిచ్చారు.ఫిబ్రవరి 5న షాబాద్ మండల హెడ్ క్వార్టర్ నుండి భారీ ర్యాలీగా ప్రారంభమై సీతారాంపురం గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తూ నాగర్ గూడ లోని అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావ్ విగ్రహాల వద్ద సభలో పాల్గొనవలసిందిగా తెలిపారు. ఫిబ్రవరి 7న జరగబోయే లక్ష డప్పులు, వేల గొంతులు కార్యక్రమానికి వెళ్లడానికి తగు సలహాలు,సూచనలు చేసుకొని ముందుకు సాగాలని సూచించారు. అనంతరం లక్షల డప్పులు, వేల గొంతులు కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్స్ మరియు కరపత్రాలను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ముక్కు విశ్వం మాదిగ,%వీజుఖీ% రాష్ట్ర నాయకులు దోసాడ నర్సింహ మాదిగ,జోగు అశోక్,రామకృష్ణ,కర్రె శ్రీశైలం,తొంట వెంకట్,టీ రామచందర్, మల్కీ ప్రవీణ్,దర్శన్,కృష్ణ,సతీష్, హెచ్ రాములు,జి కృష్ణ, ఎం కృష్ణ. తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

★ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్



మంచాల, మేజర్ న్యూస్ (పిబ్రవరి 01) : పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ గొప్ప వరం లాంటిదని ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్ అన్నారు. ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మండలంలోని ఆరుట్ల గ్రామానికి చెందిన మానిపాటి గణేష్ కు రూ. 60వేలు, చీమల శివ కు రూ. 14వేలు విలువ గల చెక్కులను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఎల్లేష్ మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న కుటుంబాలను ఆపద్భాధవుడిగా ఆదుకునే ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి సూచన మేరకు ప్రభుత్వం పేద ప్రజలకు అందే ప్రతి సంక్షేమ పథకాన్ని లబ్ధిదారులకు అందించాలన్నదే తమ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు సుంకరి పాండరీనాథ్, అనంగళ్ల యాదయ్య, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు రావుల భాషయ్య, నాయకులు మార సురేష్, అంతటి రాజు గౌడ్, వెదిరె రమణారెడ్డి, బుట్టి కృష్ణ, చెరుకు నర్సింహ, సుంకరి ప్రవీణ్, కుమార్, కంబాలపల్లి బుగ్గరాములు, నూకం బాలరాజ్, ఆర్ల శ్రీకాంత్, ఎండీ గాలెబ్, రావుల యాదయ్య, ఎండీ రఫీక్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేఎంసీలో చెలరేగిపోతున్న వీధికుక్కలు

కుక్కల బెడద నుంచి కాపాడాలని కోరినా పట్టించుకోని అధికారులు - చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసిన సామాజికవేత్త పూసల సత్యనారాయణ



గండిపేట్, మేజర్న్యూస్ (ఫిబ్రవరి 01) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని వెస్ట్ ఎండ్ కాలనీలో వీధికుక్కలు స్వైర విహారం చేస్తున్నాయని వెస్ట్ ఎండ్ కాలనీ శరణ్య డెవలెప్మెంట్ ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్, సామాజిక కార్యకర్త పూసల సత్యనారాయణ అన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. స్థానికంగా వీధికుక్కలు విపరీతంగా ఎగబడుతున్నాయన్నారు. రోడ్డుపై ఒంటరిగా వెళ్లాలంటేనే వెన్నులో వణుకు పుట్టిస్తున్నాయన్నారు. ఈ విషయాన్ని కార్పోరేషన్ అధికారులకు ఫిర్యాదులు చేసినా పట్టించుకునే నాథుడే కరువయ్యాడని ఆందోళన వ్యక్తం చేశారు. వెస్ట్ ఎండ్ కాలనీలో బిర్లా ఓపెన్ మైండ్ స్కూల్ ప్రారంభమైనప్పటి నుంచి రోడ్లపైకి రావాలంటే పిల్లలు, పెద్దలు బెంబేలెత్తిపోతున్నారన్నారు. రోడ్లకు ఇరువైపులా వాహనాలు ఇష్టారీతిగా పార్కు చేయడం, మరో వైపు గుంపులుగా తిరిగే కుక్కలతో ప్రజల ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు చర్యలు చేపట్టి కుక్కల బెడద లేకుండా చేయాలని, ఈ మేరకు చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన పామేన భీమ్ భరత్



షాబాద్ మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 01 ) :షాబాద్ మండలానికి సంబంధించిన ముఖ్య మంత్రి సహాయ నిధి కొరకు గడ్డం ప్రసాద్ కుమార్ ఆద్వర్యంలో దరఖాస్తు చేసుకోగా వారికి 4 ,52,500/- లక్షల రూపాయలు విలువగల చెక్కులను శనివారం చేవెళ్ల ఇంచార్జి పామేన భీం భరత్ సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్ రెడ్డి తో కలిసి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో టీపిసిసి కార్యదర్శి రామ్ రెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింలు,చెన్నయ్య,యూత్ కాంగ్రెస్ నాయకులు పెంట రెడ్డి,సురేందర్ రెడ్డి,తమ్మలి రవీందర్,సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు శ్రీరామ్ రెడ్డి,అక్తర్ పాషా,రేగడి దోసాడ ఆనంద్,మండల ఆయా గ్రామాల నుంచి వచ్చిన సీనియర్ నాయకులు మండల ప్రజా ప్రతినిధులు సీనియర్ నాయకులు కార్యకర్తలు మాజీ సర్పంచ్లు అన్ని సంఘాల అధ్యక్షులు వైస్ ప్రెసిడెంట్ లు మాజీ ఎంపిటిసి లు యూత్ కాంగ్రెస్ నాయకులు మాజీ చైర్మన్మ్ లు,మహిళా నాయకులు తదితరులు,అభిమానులు పాల్గొన్నారు .

## ఆర్టీసి నిర్వాకంతో

### ఇబ్బందులకు గురవుతున్న విద్యార్థులు

**మొదటిపేజీ తరువాయి...** పెద్ద సంఖ్యలో విద్యార్థులు పట్టణ ప్రాంతాల్లోని విద్యాసంస్థలకు నిత్యం పల్లెవెలుగు ఆర్టీసి బస్సుల ద్వారానే రాకపోకలు సాగిస్తూ విద్యాభ్యాసం చేస్తున్నారని, ఆర్టీసి అధికారులు నిర్లక్ష్యంగా తరుచూ తమ గ్రామానికి బస్సులు ఆలస్యంగా వస్తున్నాయని, ఒక్కోసారి బస్సులే నిలిపివేస్తున్నట్లు గ్రామస్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు మండిపడ్డారు.షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రత్యేక చొరవచూపి నర్సప్పగూడ గ్రామం మీదుగా నడుపుతున్న పల్లెవెలుగు బస్సులను పాఠశాలల వేళలకు అనుగుణంగా నడిపించేలా ఆర్టీసి అధికారులను ఆదేశించి మధ్యతరగతివర్గాల విద్యార్థుల ఇబ్బందులు తీర్చాలని నర్సప్పగూడ గ్రామస్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## సామాన్య, మధ్య తరగతి వర్గాల కలలను సాకారం చేసేదిగా కేంద్ర బడ్జెట్

**మొదటిపేజీ తరువాయి...**

సాహసోపేతమైన, సమ్మిళిత , భవిష్యత్తుకు బంగారు బాట పరిచేలా ఉన్న కేంద్ర బడ్జెట్ను రూపొందించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్రఆర్థికశాఖ మంత్రి నిర్మలాసీతారామన్ల కు ప్రజలందరి తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. కేంద్ర బడ్జెట్లో ప్రధానంగా 12 లక్షల ఆదాయంపై పన్ను రద్దు , కిసాన్ క్రెడిట్ కార్డు పరిమితిని 3 లక్షల నుంచి 5 లక్షల వరకు పెంచడం, పంట ఉత్పాదకత తక్కువగా ఉన్న 100 జిల్లాలలో ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజన మధ్యతరగతి ప్రజలు, ఉద్యోగులకు ప్రధాని నరేంద్ర మోదీ బహుమతి ఇచ్చారని బిజెపి జిల్లా అధ్యక్షులు అభిప్రాయపడ్డారు.

# కొడంగల్ ప్రాంత రైతుల త్యాగం నిలకట్టలేనది




పోలేపల్లి రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రతీక్ జైన్.




పోలేపల్లి రైతుకు నష్టపరిహార చెక్కును అందజేస్తున్న కలెక్టర్,అధికారులు.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 01):కొడంగల్ ప్రాంత అభివృద్ధికి భూ సేకరణ ప్రక్రియకు సహకరిస్తున్న రైతుల త్యాగం వెలకట్టలేనిదని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు.శనివారం కొడంగల్ ప్రాంతంలో పారిశ్రామిక రంగాన్ని నెలకొల్పేందుకు భూసేకరణలో భాగంగా పోలేపల్లికి చెందిన 38 మంది రైతులకు కలెక్టరేట్‌లోని విసి హాల్ నందు నష్టపరిహార చెక్కులను అందించి శాలువాలతో రైతులను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సన్మానించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ... కొడంగల్ ప్రాంత అభివృద్ధికి భూ సేకరణలో స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన మీరు ఆదర్శంగా మిగిలిపోతారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మంచి సంకల్పంతో తమ ప్రాంత అభివృద్ధి చేయాలన్న కల మీ త్యాగాల వల్ల నెరవేరబోతుందని ఆయన అన్నారు.పరిశ్రమలు రావడం వల్ల తమ కుటుంబాల్లోని పిల్లలకు భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు ఉంటాయని తెలిపారు.

ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగం రావడం సాధ్యం కాదని అందువల్ల ఇతర దేశాలకు ఉద్యోగాల కోసం వెళ్తున్నారని ఆయన తెలిపారు. ముందు తరాలకు మన ప్రాంతంలోనే ఉద్యోగాలు పొందేందుకు అవకాశాలు ఉంటాయని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి, అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, దుద్యాల్ మండలం తహసిల్దార్ కిషన్‌లు పాల్గొన్నారు.

## జిల్లాలో నిరంతర విద్యుత్ సరఫరాలకు చర్యలు



మొదటిపేజీ తరువాయి... చుట్టు ప్రక్కల ఉన్న గ్రామాలకు విద్యుత్ అంతరాయము కలుగ కుండ విద్యుత్ సరపరా ఉంటుందని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ)లింగ్యా నాయక్, ఆర్‌డిఓ వాసు చంద్ర, జిల్లా విద్యుత్ శాఖ సుపరింటేన్డెంట్ ఇంజినీర్ లీలా వతి, డిప్యూటీ ఇంజనీర్లు సంజీవ్, సూర్య, ఎడి సత్యనారాయణ, కార్యాలయ సిబంది సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ అందరివాడు



మొదటిపేజీ తరువాయి... రాష్ట్ర ఉపాధ్యక్షుడు అజయ్ నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాష్ట్ర నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం తండాల కొలువైన సేవలాల్ మహారాజ్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ... అంబేద్కర్ నిర్మించిన రాజ్యాంగాన్ని అనుసరించి పరిపాలన చేసిన ఏకైక వ్యక్తి కెసిఆర్ అని అన్నారు. రాజ్యాంగం ప్రకారమే గిరిజన తండాలను గ్రామపంచాయతీలుగా గుర్తించామన్నారు. యావత్ భారతదేశానికి స్వేచ్ఛనిచ్చిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. రాజ్యాంగస్ఫూర్తితో 28 వేల కోట్ల విడమాకు చేసిన మహనీయుడు కేసీఆర్ అని గుర్తు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి అబద్ధపు హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేసింది అన్నారు. టిఆర్ఎస్ హయాంలో రైతుబంధు వేయడానికి సిద్ధంగా ఉంటే కోర్టులో కేసు వేసి రైతుబంధు నిలిపివేశారు అన్నారు. కెసిఆర్ రైతులకు పంపించేయడానికి సిద్ధంగా ఉన్న డబ్బులను కాంగ్రెస్ ఇచ్చి మేమే ఇచ్చామని గొప్పలు చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. రైతులకు 2లక్షల రుణమాఫీ చేస్తామన్న కాంగ్రెస్ 100 శాతం రెండు లక్షల రుణమాఫీ ఏ ఒక్కరికి చేయలేదన్నారు. ఏ రైతుకైనా 2లక్షల రుణమాఫీ జరిగితే రాజకీయ సన్యాసం తీసుకుంటానని చెప్పారు. టిఆర్ఎస్ ఆధ్వర్యంలో రూ.7వేల600 కోట్లు రుణమాఫీ చేసిన ఘనత కెసిఆర్ కి దక్కుతుందన్నారు. రాజ్యాంగ స్ఫూర్తితో కాంగ్రెస్ చేస్తున్న దౌర్జన్యాన్ని అడుగడుగున అడ్డుకుంటామన్నారు. రేవంత్ రెడ్డికి దమ్ముంటే కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్లలో చర్చలకు సిద్ధమని ఘాటుగా విమర్శించారు. అబద్ధాల రేవంత్ రెడ్డిని పేకలిచ్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలన్నారు. కెసిఆర్ కట్ట లేకుండా నడుసుడు కాదు నీకు చేతనైతే కమిషన్లు లేకుండా ప్రభుత్వాన్ని నడిపించు అని ఘాటుగా విమర్శించారు. కెసిఆర్ దెబ్బ ఎలా ఉంటుందో నీ పాత గురువుని అడుగు లేదా, మీ బాస్ రాహుల్ గాంధీ వల అమ్మని అడుగు అని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యత తీసుకొని సంవత్సరం గడుస్తుంది హనీమూన్ పిరియడు ముగిసింది ఇకనైనా ప్రభుత్వాన్ని సక్రమంగా నడిపించాలన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చకుంటే ప్రభుత్వాన్ని అడుగడుగున అడ్డుకునేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఉన్నంతకాలం కెసిఆర్ పేరు చిరస్మరణీయంగా ఉంటుందని అన్నారు. త్వరలో మళ్లీ కలుసుకుందామని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ గౌడ్, మహమ్మద్ అలీ, బల్క సుమన్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, శంబిపూర్ రాజు, మాజీ ఎమ్మెల్యేలు మెతుకు ఆనంద్, పైలెట్ రోహిత్ రెడ్డి, పట్నం నరేందర్ రెడ్డి, రజిని సాయిచంద్, కొప్పుల అనిల్ రెడ్డి, సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు సంజీవ్ నాయక్, మాజీ జెడ్పిటిసి రాందాస్ నాయక్, చౌడాపూర్ మండల అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, మండల నాయకుడు కె బి రాజు, శంకర్ నాయక్, సారా శ్రీనివాస్, వివిధ గిరిజన సంఘాల నాయకులు, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 5న 14 మంది ఎంఎల్‌ఎచ్‌పి అభ్యర్థులకు కౌన్సిలింగ్

● జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకట రమణ

వికారాబాద్ మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 01):

వికారాబాద్ జిల్లాలో ఖాళీగా ఉన్న 14 ఎంఎల్‌ఎచ్‌పి అభ్యర్థుల రెండవ విడత సెలక్షన్ జాబితా జిల్లా అధికారిక వెబ్ సైట్ Vikarabad.telangana. gov. in పొందుపరచబడినదని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకట రమణ పేర్కొన్నారు. ఎంపికైన 14 మంది అభ్యర్థులకు ఈ నెల 05న ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకుకలెక్టరేట్ మీటింగ్ హాల్ నందు కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో సకాలంలో హాజరు కావాలని సూచించారు.

## మాజీ కార్పొరేటర్ హరిశంకర్ రెడ్డికి ఘనసన్మానం...

● ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సన్మానించిన సాయిహిల్స్ కాలనీ అసోసియేషన్ సభ్యులు




మాజీ కార్పొరేటర్ హరిశంకర్ రెడ్డిని సన్మానిస్తున్న 25వ డివిజన్ వాసులు.

మేడిపల్లి,మేజర్ న్యూస్( ఫిబ్రవరి 01):
పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ 25వ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి ఐదు సంవత్సరాల పదవీ కాలాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా సాయిహిల్స్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు మధు. కార్యదర్శి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఆత్మీయ సన్మాణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డిని ఘనంగా శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలను తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజ్వల ఆసుపత్రి ఎండి డాక్టర్ ఇమ్మానియేల్,సాయిహిల్స్ శ్రీసాయి నగర్,విహారికా, క్రాంతి అధ్యక్ష కార్యదర్శులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# నీటి సంపులో పడి పసిపాప మృతి...

● కరణ్ కోట్ పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితుడు ● కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించిన పోలీస్‌లు





తాండూర్ రూరల్ ,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 01): తాండూర్ మండలం గౌతాపూర్ ప్రధాన రోడ్డు మార్గంలో గల అజార్ పాలిష్ యూనిట్లోని నీటి సంపులో పడి (పసిపాప) మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. కరన్ కోట్ ఎస్ఐ విఠల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ....బీహార్ రాష్ట్రం బేగంపూర్, పూర్ణిమ ప్రాంతానికి చెందిన ఎండి మేరాజ్, హసీనా భార్యాభర్తలిద్దరూ కలిసి గత ఆరు నెలలుగా చించోలి రోడ్డు మార్గంలోని అజార్ పోలీసులట్లో కార్మికుడిగా పని చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఇదిలా ఉండగా శనివారం రోజు కార్మికుడు మేరాజ్ పాలిష్ చేయడం కోసం బండలు తరలించే పనిలో ఉండగా పసి పాప తల్లి అయిన హసీనా వంట పనిలో నిమగ్నమైనట్లు ఫిర్యాదులో పేర్కొన్నారని చెప్పారు. అంతలోనే పసిపాప బయటికి ఆడుకునేందుకు వెళ్లిన పాప కోసం చుట్టుపక్కల గమనించి పరిశీలించగా ఎక్కడ లభించకపోవడంతో నీటి సంపులో చూడగా నీటి సంపులో పసిపాప పడి ఉందని చెప్పారు. తదుపరి పసిపాపను బయటికి తీసి తాండూర్ పట్టణ శివారులోని మత శిశు సంక్షేమ ఆసుపత్రికి తరలించగా అప్పటికే పసిపాప మృతి చెందినట్లు అక్కడి వైద్యులు నిర్ధారించారని వెల్లడించారు. విషయం తెలుసుకున్న కరన్ కోట్ పోలీస్‌లు ఏఎస్ఐ రాజశేఖర్ సమక్షంలో పాలీష్ యూనిట్ వద్ద ప్రాంతాన్ని పరిశీలించి నట్లు చెప్పారు. కార్మికుడు మెరాజ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు క్రైమ్ నెంబర్ 13/2025 యు /ఎస్ 194 బిఎన్ఎస్-ఎస్ ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

# దక్షిణాది రాష్ట్రాలపై సవతితల్లి ప్రేమ చూపుతున్న కేంద్రం

## కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం : కాంగ్రెస్ నేతలు జవహర్‌లాల్‌నాయక్, లక్పతినాయక్



కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 01): శనివారం పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలాసీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో దక్షిణాది రాష్ట్రాల పట్ల సవతితల్లి ప్రేమచూపుతూ ఎన్నికలు జరుగనున్న రాష్ట్రాలకే ఎక్కువ నిధులు కేటాయించడం జరిగిందని కడ్తాల్ మండల కాంగ్రెస్ సీనియర్‌నేతలు జవహర్‌లాల్ నాయక్, లక్పతినాయక్‌లు మండిపడ్డారు.తెలంగాణ అభివృద్ధికి కాంక్షించి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అనేక ప్రతిపాధనలు నివేదించినా కేంద్ర బడ్జెట్‌లో తగిన ప్రాధాన్యతనివ్వకపోవడమే తెలంగాణతో పాటు దక్షిణాది రాష్ట్రాల పట్ల కేంద్ర ప్రభుత్వానికి ఉన్న పేమను ఎత్తిచూపుతున్నట్లు వారు పేర్కొన్నారు. కడ్తాల్ మండల కేంద్రంలో జవహర్‌లాల్ నాయక్, లక్పతినాయక్‌లు మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ తెలంగాణలోని వివిధ ప్రాజెక్టులు, సంక్షేమ పథకాలకు నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా ఢిల్లీకి వెళ్లి ప్రధాని మోదికి వినతిపత్రం ఇచ్చినప్పటికీ బడ్జెట్లో కేంద్రం తెలంగాణకు మొండి చేయి చూపించిందని వారు విమర్శించారు. కేంద్ర పథకాల ద్వారా అన్ని రాష్ట్రాలకు జనాభా నిష్పత్తిలో నిధులు కేటాయించాలని సీఎం కోరారని, గత పదేళ్లుగా విభజన హామీల అమలు కోసం ఎదురుచూస్తున్న తెలంగాణకు ఈసారి కూడ కేంద్ర బడ్జెట్లో నిరాశ మిగిలిందని వారు పేర్కొన్నారు. దేశంలో ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకే పెద్దపీట వేసిందని, దేశవ్యాప్తంగా నిరుద్యోగం పెరుగుతున్న నేపథ్యంలో ఉద్యోగాల కల్పన విషయంలో సైతం బడ్జెట్లో ప్రతిపాదనలు ఏవీ కనిపించలేదని జవహర్‌లాల్‌నాయక్, లక్పతినాయక్‌లు వివరించారు. బడ్జెట్‌లో ఉపాధి కల్పన, పరిశ్రమల ఏర్పాటు వంటి ప్రధాన అంశాలపై దృష్టి సారించలేదని, గతంలో బిజెపి ఇచ్చిన ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాల మాట ఇక మూలన పడ్డట్టేనని వారు విమర్శించారు. దేశవ్యాప్తంగా రైతన్నలు కనీస మద్దతు ధర కోసం ఆందోళనలు చేస్తున్నప్పటికీ, రైతులకు కనీస మద్దతు ధరపై బడ్జెట్‌లో ప్రస్థావనే లేదని, కేంద్ర ఆర్థికశాఖమంత్రి ప్రవేశపెట్టిన బడ్జెట్ అంతా కార్పోరేట్లకు అనుకూల బడ్జెట్ మాత్రమే తప్ప పేద, మధ్యతరగతివర్గాలకు ఆమోదయోగ్యంగా లేదని కాంగ్రెస్ సీనియర్ నేతలు జవహర్‌లాల్‌నాయక్, లక్పతీనాయక్‌లు పేర్కొన్నారు.

# బడ్జెట్ మధ్యతరగతి ప్రజలకు పెద్దపీట

## బీజేపీ మండల అధ్యక్షుడు యాధిష్



మహేశ్వరం,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి1): పేద మధ్యతరగతి ప్రజలకు యువతకు, రైతుకుల కేంద్ర బడ్జేట్ పెద్దపీట చేశారని బీజేపీ మండల అధ్యక్షుడు టి యాధిష్ అన్నారు.శనివారం పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం బడ్జేట్ విడుదల పై హర్ష వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కొత్త పన్ను విధానంపై కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ 12 లక్షల ఆదాయం వరకు పన్ను చెల్లించాల్సిన అవసరం లేకపోవడంతో ప్రజలకు పన్ను భారంతో ఊరట లభించిందని అన్నారు. బీమారంగంలో వంద శాతం ఎఫ్‌డీఐకు అవకాశం కల్పించారు. కస్టమ్స్ చట్టంలో 7 రకాల సుంకాలను తొలగించారు. క్యాన్సర్ ఔషధాలు, సర్జికల్ పరికరాలపై సుంకాలు తగ్గించారు. లిథియం బ్యాటరీలపై పన్ను తొలగింపుతో ఒట టీవీలు, మొబైల్, ఎలక్ట్రిక్ వాహనాల ధరలు తగ్గనున్నాయి.వచ్చేవారం కొత్త ఇన్‌కమ్‌ట్యాక్స్ బిల్లు ప్రవేవపెడతాసంస్కరణలు అమలు చేసే రాష్ట్రాలకు అదనపు నిధులు,మూలధన వ్యయానికి వడ్డీ లేకుండా రూ.1.50 లక్షల కోట్లు
బీమా రంగంలో విదేశీ పెట్టుబడులు పెంపుబీమాలో ఈఆవ 74 శాతం నుంచి 100 శాతానికి అనుమతి,లక్ష ఇళ్ల నిర్మాణం కోసం రూ.15వేల కోట్లు,బడ్జెట్‌లో వేతనజీవులకు కేంద్రం భారీ ఊరట కల్పించింది. 12 లక్షల వరకు ఇన్‌కం ట్యాక్స్ మినహాయించింది. 12 నుంచి 16 లక్షల వరకు 15 శాతం, 16 నుంచి 20 లక్షల్లోపు ఆదాయంపై 20శాతం, 20 నుంచి రూ.24 లక్షల వరకు 25శాతం పన్ను విధిస్తారని అన్నారు.తోలు పరిశ్రమలు, బొమ్మల రంగానికి బడ్జెట్‌లో చేయూతనిచ్చారు నిర్మల. కొత్తగా నేషనల్ ఇనిస్టిట్యూట్‌ఆఫ్ ఫుడ్ ప్రాసెసింగ్ సంస్థను ప్రారంభిస్తామన్నారు. మేకిన్ ఇండియా కోసం జాతీయ స్థాయి ప్రణాళిక రూపొందిస్తున్నట్లు చెప్పారు. అంగన్‌వాడీ కేంద్రాలకు కొత్త హంగులతోపాటు ప్రభుత్వ పాఠశాలల్లో బ్రాడ్‌బ్యాండ్ సేవలకు అందిస్తారని అన్నారు.

# రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని బొంద పెడతాం

▶▶ మాజీ కార్పొరేషన్ అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకటరెడ్డి ▶▶ బి ఏం సీ బిజెపి క్లస్టర్ 1 అధ్యక్షులు రామిడి వీర కర్ణ రెడ్డి 2 అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి




బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 01):రాష్ట్రపతి ద్రౌపతి ముర్ముపై అనుచిత వ్యాఖ్యలు చేసిన సందర్భంగా బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో భారతీయ జనతా పార్టీ బి ఎం సి సెక్టార్లు అధ్యక్షులు రామిడి వీర కర్ణ రెడ్డి రామకృష్ణారెడ్డి కాంగ్రెస్ అధినేత సోనియా గాంధీ చిత్రపటాలు దహనం చేశారు. భారతీయ జనతా పార్టీ నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ... గిరిజన మహిళ ఆయన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్నీ తీవ్రంగా ఖండిస్తున్నామని వారు తెలిపారు. కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం బిజెపి పార్టీ సంబంధించిన వ్యక్తులకు కాకుండా సమాజం మీద అవగాహన కలిగిన వ్యక్తులకు మూడు పర్యాయాలు రాష్ట్రపతి పదవి ముస్లిం వ్యక్తి అబ్దుల్ కలాం దళిత వ్యక్తి రామనాథ గోవింద్ గిరిజన మహిళ అయినా ద్రౌపతి ముర్ములను రాష్ట్ర పతి పదవిలో కూర్చోబెట్టిన వారికి గౌరవం ఇచ్చి న పార్టీ సాక్షిగా నిరూపించుకున్న మని వారు తెలిపారు. సోనియా గాంధీ ఇటలీలో పుట్టిన భారతదేశ సంస్కృతి కి తూట్లు పొడిచి కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు సంపన్న వర్గాలకు రాష్ట్రపతి పదవి కట్టబెట్టిన వీరు సంపన్న వర్గాలకు రాష్ట్రపతి పదవి కట్టబెట్టిన వారు కాంగ్రెస్ వారు అని నిరూపించుకున్నారని అన్నారు. భారతీయ జనతా పార్టీ శ్రేణులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కొలన్ శంకర్ రెడ్డి, ఏనుగు రామ్ రెడ్డి, సామ సంజీవరెడ్డి, గుర్రం మల్లారెడ్డి, ఎన్.యాదగిరి, పోరెడ్డి శ్రీనివాసరెడ్డి, కళ్లెం లక్ష్మారెడ్డి, రామిడి శుర్ణ కర్ణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా స్థలాన్ని పరిశీలించిన అధికారులు



కొందుర్గు, మేజర్ న్యూస్ ( పిబ్రవరి 01) : కొందుర్గు మండల కేంద్రంలోని క్రీడా స్థలాన్ని జిల్లా అధికారులు శనివారం పరిశీలించారు. జిల్లా యూత్ స్పోర్ట్స్అధికారులు వెంకటేశ్వర్‌రావు, సూపర్డెంట్ కృష్ణరెడ్డి, జూనియర్ అసిస్టెంట్ సుదాకర్ ఆద్వర్యంలో, రెవెన్యూ అధికారులు స్థలాన్ని సర్వే చేసి ఉన్నత అధికారులకు పత్రాలను అందజేశారు. డిప్యూటి తహసీల్దార్ రాకేష్ సర్వేయర్ ఆంజనేయులు ఆర్ఐ శివ, గోవర్ధన్‌గౌడ్, జిబి కృష్ణ, కాంగ్రెస్ నాయకులు, పాల్గోన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

## -డా. మల్గారి వైభవ్‌రెడ్డి -వైద్య శిభిరానికి విశేష స్పందన



చేవెళ్ల, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 1): గ్రామీణ ప్రాంత ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ నాయకులు డా.మల్గారి వైభవ్‌రెడ్డి అన్నారు. టీఎక్స్ ఆసుపత్రి సౌజన్యంతో డా.వైభవ్‌రెడ్డి ఆధ్వర్యంలో చేవెళ్లలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చింది. 120మందికి సాధారణ వ్యాధులతో పాటు చెవి,ముక్కు, గొంతు, గుండె, ఎముకలకు సంబంధించిన వైద్య నిపుణులు రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్న ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనారోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఆహారం విషయంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. కార్పోరేట్ ఆసుపత్రులకు వెళితే వేలవేలకు డబ్బులు ఖర్చువుతాయని, ఉచిత శిబిరంలో అనుభవజ్ఞులైన డాక్టర్లు ఉంటారన్నారు. అన్ని రకాల రోగాలకు సంబంధించిన వైద్యులు అందుబాటులో ఉంటారని, ప్రజలు శిబిరంలో వైద్య పరీక్షలు చేసుకోవాలని సూచించారు. వైద్యులు చెప్పిన సలహాలను, సూచనలు తప్పక పాటించాలని తెలిపారు. పేదలు వైద్యం చేయించుకునే స్థోమత లేని వారి కోసం ఇలాంటి వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. అనంతరం చేవెళ్లలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసిన డా.వైభవ్‌రెడ్డిని గ్రామస్థులు, ప్రజలు అభినందించారు. ఈకార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి, వైద్యులు వ్యూహారెడ్డి, రోహిత్‌రెడ్డి, శివకుమార్, రక్షిత్‌రెడ్డి, వినయ్, సిబ్బంది, నాయకులు చందు, ప్రవీణ్, అశోక్, త్రినేత్ర, శ్రీనివాస్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, నవీన్ తదితరులు ఉన్నారు.

# విద్యార్థులకు అల్పాహారం అందజేత....




మణికొండ, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 1): తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు అల్పాహారం అందిస్తానని మాట ఇచ్చి తప్పడంతో మణికొండ మున్సిపల్ లోని ప్రభుత్వం పాఠశాలలో పదొవతరగతి విద్యార్థులు అదనపు తరగతులు నిర్వహిస్తుండడంతో సాయంత్రం వేళ విద్యార్థులకు అల్పాహారం విఆర్4యు సహయోగ్ చారిటబుల్ ట్రస్టు ఆద్వర్యంలో మేనేజింగ్ ట్రస్టి అందె లక్ష్మణ్‌రావు 201 మంది విద్యార్థులకు బిస్కెట్స్ మరియు కారా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిరంజన్, ఉపాధ్యాయులు శివరాం, కుమార్, ప్రదీప్‌కుమార్ మరియు ట్రస్ట్ కోశాధికారి దిలిప్ కక్కడ్, బొడ్డు శ్రీధర్, సుమ నళిని తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఫుట్ పాతులను తొలగించండి

★కబ్జా నుంచి ప్రభుత్వ భూమిని కాపాడండి
★మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేసిన బీజేవైఎం నాయకులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 01):శ్రీరామ కాలనీలో అక్రమంగా నిర్మించిన ఫుట్ పాతులను తొలగించి,ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా చూడాలని, అలాగే బస్ స్టాప్ వద్ద ప్రయాణికుల కోసం నిర్మించిన టాయిలెట్స్ లను తొలగించి, కబ్జా చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకొని, ప్రభుత్వ భూమిని కాపాడాలని మున్సిపల్ కమిషనర్ ను జల్ పల్లి బీజేవైఎం నాయకులు కోరారు. ఈ మేరకు బీజేవైఎం నాయకులు సంతోష్, సుమిత్ తదితరులు జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ బి వెంకట్రామ్ ను శనివారం మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ స్పందిస్తూ. శ్రీరామ కాలనీలో వ్యాపారం నిర్వహిస్తున్న దుకాణదారులు అక్రమంగా ఫుట్ పాతులపై షెడ్లు నిర్మించి, ప్రయాణికులకు ఇబ్బంది కలిగిస్తున్న వాటిని పరిశీలించిన అనంతరం వారిపై చర్యలు తీసుకొని, షెడ్లను త్వరలోనే తొలగిస్తామని అన్నారు. శ్రీరామ కాలనీ బస్ స్టాప్ వద్ద గతంలో ఉన్న టాయిలెట్స్ లను కూల్చి స్థలాన్ని కబ్జా చేసిన వారిపై కూడా చర్యలు తీసుకుంటామని, అక్కడ మరల టాయిలెట్స్ లను నిర్మించే విధంగా కృషి చేస్తామన్నారు. అక్రమంగా ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తూ ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని, ప్రభుత్వ స్థలం ఏదైనా సరే కబ్జా చేస్తే ఎంతటి వారైనా సహించేది లేదని అన్నారు.

# అంబేద్కర్ విగ్రహాఆవిష్కరణలో పాల్గొన్న బీఎంపీ

### వికారాబాద్ జల్లా అధ్యక్షులు పాత్లావత్ గట్ట్యా నాయక్



దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 01)ః
కుల్కచర్ల మండలం దాస్య నాయక్ తండా లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరించారు. ఈ దేశ ప్రజలందరికి సమాన అవకాశం సమాన ఓటు హక్కు కల్పించిన మహనీయుడు ప్రపంచ మేధావి అంబేద్కర్ యూవత అయన మార్గం లో నడువాలని కోరారు. ఈ కార్య క్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి బీఎంపీ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జీ గోవింద్ నాయక్, బీఎంపీ దోమ మండల అధ్యక్షులు రవీందర్ నాయక్, బాలకృష్ణ నాయక్, రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ స్మైల్-11 ద్వారా 151 మంది బాలకార్మికులకు విముక్తి...

- బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైన ఉంది
- బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలి
- జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 01)ః
బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడంలో భాగంగా కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ స్మైల్ -11 విడుతలో జిల్లా వ్యాప్తంగా 151 మంది బాలలను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చడానికి జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి తెలిపారు.ఆపరేషన్ స్మైల్ విజయవంతం కోసం జిల్లాలో 03 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఇందులో భాగంగా జనవరి 1 నుండి 31 వరకు నెల రోజుల పాటు ఆపరేషన్ స్మైల్ -11 కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరిగిందని,ఇందులో 151 మంది బాలకార్మికులను గుర్తించడమైనదని తెలిపారు.ఇందులో 139 మంది బాలలు ,12 మంది బాలికలు ఉన్నారని తెలిపారు.151 మందిలో 42(37-బాయ్స్, 05- గర్ల్స్ ) మంది ఇతర రాష్ట్రాలకు చెందిన పిల్లలు ఉన్నారన్నారు. 151 మందిని వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా చిన్న పిల్లలను పనిలో పెట్టుకున్న 19 మంది వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైన ఉన్నదని,బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు.అలాగే ఎవరైనా బాలలను పనిలో పెట్టుకున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100 కి ఫోన్ చేసి పోలీసు వారికి సమాచారం అందించాలని తెలిపారు.ఆపరేషన్ స్మైల్ -11లో భాగంగా బాల కార్మికులను వారి తల్లిదండ్రులకు అప్పగించిన ప్రత్యేక బృందాల సభ్యులను ఈ సందర్భంగా ఎస్పీ నారాయణ రెడ్డి అభినందించారు.

# ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి

- వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్
- తాండూరు మున్సిపల్‌ను సందర్శించిన ప్రత్యేకాధికారి,అదనపు కలెక్టర్



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ సుధీర్.

తాండూరు,మేజర్ న్యూస్(ఫిబ్రవరి 01):ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేస్తానని జిల్లా అదనపు కలెక్టర్,ప్రత్యేకాధికారి సుధీర్ తెలిపారు.మున్సిపల్ ప్రత్యేకాధికారిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా తొలిసారి ఆయన తాండూరు మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించారు. శనివారం కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో ఇంజనీరింగ్, రెవెన్యూ, పారిశుద్ధ్యం తదితర విభాగాల అధికారులు, వార్డు ఆ ఫీసర్లు, సిబ్బందితో సమీక్ష జరిపారు.అనంతరం అడిషనల్ కలెక్టర్ సుధీర్ మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రత్యేక పాలనలో మున్సిపల్లోని ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు దృష్టిసారించడం జరుగుతుందన్నారు. తాండూరులో మున్సిపల్ కమిషనర్, అధికారులు, వార్డు ఆఫీసర్ల సమన్వయంతో పాలన అందించడం జరుగుతుంద న్నారు. తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా తాండూరు ఎమ్మెల్యే సహకారంతో అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలకు ఏమైనా ఇబ్బందులు, సమస్యలు ఉంటే మున్సిపల్ కమిషనర్‌ను సంప్రదించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి, మేనేజర్ నరేందర్ రెడ్డి, డీఈ మణిపాల్, ఏఈ ఖాజా, ఇంచార్జ్ శానిటరీ ఇను స్పెక్టర్ వెంకటయ్య, ఆర్వో, అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# సీసీ రోడ్డు పనులు ప్రారంభం...



సిసి రోడ్డు పనులు ప్రారంభిస్తున్న కాంగ్రెస్ నాయకులు.

కుల్కచర్ల,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 01)ః గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని డిసిసి ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్ పేర్కొన్నారు. శనివారం కుల్కచర్ల మండల కేంద్రంలోని నూతనంగా నిర్మిస్తున్న శివాలయ ఆలయం దగ్గర ఎన్ఆర్ఈజీఎస్ రూ.12లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సహకారంతో ప్రతి గ్రామ పంచాయతీలను అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువ నాయకుడు కుమ్మరి స్వామి, మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తమ్మలి రామచంద్రయ్య, మండల నాయకులు జోగు వెంకటయ్య, ఆనందం, వెంకటయ్య గౌడ్, మోత్కూరి వెంకటేష్, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ తండాలకు మహర్దశ

- తండాల అభివృద్ధికి నిరంతర కృషి
- ఎమ్మెల్యే రూ. 5 కోట్ల 40లక్షలు ఆర్థిక శాఖ ఆమోదం



ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి.

యాలాల మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 01)ః మండలం తాండూరు నియోజకవర్గ పరిధిలో గ్రామీణ తండాలకు మహర్దశ రోడ్ల నిర్మాణానికి ఆర్థిక శాఖ ఆమెదం రోడ్ల అభివృద్ధి కొరకై (ఎస్‌టిఎస్‌డిఎఫ్) ఎస్టీఎస్డిఎఫ్ ఎమ్మెల్యే స్పెషల్ ఫండ్ నిధుల ద్వారా బషీరాబాద్ మండలంలోని నీళ్ళపల్లి రోడ్డు నుండి బాబు నాయక్ తండా వయా హంక్య నాయక్ తండా వరకు 1.5 కె ఎం. ,1కోటి 70 లక్షలు యాలాల్ మండల పరిధిలో పగిడిపల్లి నుంచి పటేల్ చింతతండా వరకు 1.00ఎంఎం 1కోటి 85 లక్షలు, దేవనూర్ నుండి దుబ్బలతండా 1.60ఐఓగాను 1కోటి 85లక్షల రూపాయలు మొత్తం 5 కోట్ల 40లక్షలు ఆర్థిక శాఖ ఆమోదం లభించినట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ద్వారా తాండూరు శాసనసభ్యులు బుయ్యని మనోహర్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే కొంత వరకు రోడ్డు పనులు ప్రారంభమయ్యాయని, ప్రస్తుతం నూతనంగా ఆర్థిక శాఖ ఆమోదం లభించిన పనులకు కూడా టెండర్లు పూర్తి చేసి త్వరలో పనులు ప్రారంభించే విధంగా చూడటం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు.

# కుల దృవ పత్రాలు సకాలంలో ఇవ్వండి...



పెద్దేముల్,మేజర్‌న్యూస్(పిబ్రవరి01):పెద్దేముల్ తహసిల్‌దార్ కార్యాలయంలో సకాలంలో కుల, ఆధాయ దృవీకరణ పత్రాలు అందక నానా ఇబ్బందులు తప్పడం లేదంటు శనివారం పలు గ్రామాల ప్రజలు తహసిల్‌దార్ కార్యాలయం ముందు వాపోయారు.రెండు రోజుల నుండి కార్యాలయం చుట్టు తిరుగుతున్న తమ గోడు ఎవరు పట్టించుకోవడం లేదని అంటున్నారు. సకాలంలో కుల, ఆధాయ దృవీకరణ పత్రాలు అందక ఇబ్బందులు తప్పటం లేదని, వెంటనే కుల, ఆధాయ దృవీకరణ పత్రాలు అందచేయాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై తహసిదార్ కార్యాలయంలో సిబ్బందికి వివరణ కోరగా రెండు రోజుల నుండి తహసిల్‌దార్ సెలవుపై ఉండటంతో కుల, ఆధాయ దృవ పత్రాలు ఇవ్వలేదని, సోమవారం ఎమ్మార్వో వచ్చిన వెంటనే అందచేయడం జరుగుతుందన్నారు.

# రైతు కుటుంబాలకు అండగా పిఎసిఎస్...

- పిఎస్ఎస్ చైర్మన్ కనకం మొగులయ్య



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 01)ఃరైతు కుటుంబాలకు పిఎసిఎస్ అండగా ఉంటుందని పి పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య అన్నారు. కుల్కచర్ల మండల పరిధిలోని తిరుమలాపూర్ గ్రామానికి చెందిన పున్నెమ్మ అనారోగ్యంతో మరణించింది. ఈమెకు పిఎసిఎస్ లో సభ్యత్వం ఉండడం ద్వారా అంత్యక్రియలకు రూ.9వేలు అందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్, డిసిసి ఉపాధ్యక్షు డు భీంరెడ్డి, జిల్లా యువ నాయకులు కుమ్మరి స్వామి, మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తమ్మలి రామచంద్రయ్య, మండల నాయకులు జోగు వెంకటయ్య, ఆనందం, వెంకటయ్య గౌడ్, మోత్కూరి వెంకటేష్, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

# లక్ష డప్పులు, వేల గొంతుల సమీక్ష సమావేశం...



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 01)ః
కుల్కచర్ల మండల పరిధిలోని బొంరెడ్డి పల్లి గ్రామంలో శనివారం పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మండల దళిత సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే లక్ష డప్పులు, వేల గొంతులు కార్యక్రమంలో భాగంగా సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంఆర్పీఎస్ సీనియర్ నాయకులు, పిఏసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, మండల దళిత యువశక్తి యువజన సంఘం అధ్యక్షుడు కర్రె భరత్ కుమార్, ఎంఆర్పీఎస్ మండల అధ్యక్షుడు కొమ్ము శ్రీనివాస్, ఎంఆర్పీఎస్ జిల్లా నాయకులు నాగని వెంకట్రాములు, ప్రధాన ఉపాధ్యక్షుడు తుప్పలి ఆనంద్, జిల్లా నాయకులు జంబు వెంకటయ్య, డైరెక్టర్ నాగని ఎల్లయ్య, అధికార ప్రతినిధి నల్లమల్ల మొగులయ్య, సలహాధారులు బైండ్ల రాంచేందర్, నాగని బిచ్చయ్య, దగ్గుల సురేష్, సర్పంచ్ నల్లమల్ల కృష్ణయ్య, బలిజసంగం అధ్యక్షుడు చంద్రయ్య, నాగరాజ్, కృష్ణ, అధ్యక్షులు రాఘవేందర్, అధికార ప్రతినిధి శ్రీనివాస్, గ్రామ అధ్యక్షుడు యాదగిరి, బిచ్చయ్య, రాంచేందర్, ప్రకాష్, డి.వెంకట్, నరేష్, మురళి, రామ్, పాపయ్య, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## సామాన్యవర్గాల్లో సంతోషాన్ని నింపిన కేంద్ర బడ్జెట్ : బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కాసుల వెంకటేష్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 01): కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలాసీతారామన్ ప్రవేశపెట్టిన 2025-26 వార్షిక బడ్జెట్ సామాన్యవర్గాల్లో సంతోషాన్ని నింపిందని భారతీయ జనతాపార్టీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాసుల వెంకటేష్ అన్నారు. దేశప్రజల అభ్యున్నతిని కాంక్షించి ప్రధాని నరేంద్రమోది ప్రభుత్వం అమలుచేస్తున్న వందలాది వినూత్న సంక్షేమ, అభివృద్ధి పథకాల కొనసాగింపుతో పాటు భారత్‌ను ప్రపంచదేశాల్లోని అగ్రదేశాల వరుసలో చేర్చేందుకు పక్కా ప్రణాళితో ముందుకు సాగుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. కేంద్ర బడ్జెట్‌పై శనివారం బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కాసుల మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్‌లో ప్రధానంగా రక్షణశాఖకు 4,91,732 కోట్లు, గ్రామీణాభివృద్ధికి 2,66,817 కోట్ల రూపాయలు, హోం శాఖకు 2,33,211 కోట్ల రూపాయలు, వ్యవసాయం, అనుబంధ రంగాలకు 1,71,437 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా విద్యకు 1,28,650 కోట్ల రూపాయలు, ఆరోగ్యంకు 98,311కోట్ల రూపాయలు, పట్టణాభివృద్ధికి 96,777కోట్ల రూపాయలు, ఐటీ, టెలికాం రంగాలకు 95,298కోట్ల రూపాయలు, విద్యుత్‌రంగానికి 81,174 కోట్ల రూపాయలు, వాణిజ్యం, పరిశ్రమలు 65,553కోట్ల రూపాయలు, సామాజిక సంక్షేమం కొరకు 60,052 కోట్ల రూపాయలు కేటాయించినట్లు తెలిపారు. అంతేగాకుండ ఈ బడ్జెట్‌లో అత్యంత ప్రధానమైనవిగా కొత్త పన్ను విధానమని, ఈ విధానం వల్ల 12 లక్షల రూపాయల వరకు ఆదాయ పన్ను మినహాయింపు ఇవ్వడం హర్షదాయకమని కాసుల కొనియాడారు. అదేవిధంగా గిగ్ వర్కర్లకు ఆరోగ్యబీమా, వృద్ధులకు వడ్డీపై టీసీఎస్ ఊరట, 36 ఔషధాలకు బేసిక్ కస్టమ్స్ డ్యూటీ తొలగింపు, బీమా రంగంలో ఎఫ్‌డీఐ 100 శాతానికి పెంపుతో పాటు కిసాన్ క్రెడిట్ కార్డుల పరిమితి 3 లక్షల రూపాయల నుండి 5 లక్షల రూపాయలకు పెంచడం పట్ల అన్నివర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు కాసుల వెంకటేష్ అభిప్రాయపడ్డారు. దేశప్రజల అభ్యున్నతిని కాంక్షించి వికసిత్ భారత్ లక్ష్యంగా ముందుకు సాగుతున్న నరేంద్రమోది నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి ప్రజలంతా బాసటగా నిలువాలని ఆయన కోరారు.

## విజయ తె లంగాణ పుస్తక ఆరిష్కణ కార్యక్రమానికి రేవంత్‌రెడ్డికి ఆహ్వానం



మహేశ్వరం,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 1):మాజీ మంత్రి దేవేందర్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర సాధనలో చారిత్రక వాస్తవాలు వారి అనుభవాలను కలగలిపి రచించిన విజయ తెలంగాణ పుస్తకం విడుదల కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డిని శనివారం తూళ్ల వినియేందర్‌గౌడ్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తూళ్ల వీరేందర్‌గౌడ్, ఆహ్వానించారు. ఫిబ్రవరి 14 న సాయంత్రం 5 గంటలకు హైదరాబద్ జలవిహార్‌లోవిజయ తెలంగాణ పుస్తక ఆవిష్కణ చేయడం జరుగుతుందని అన్నారు. ఆహ్వానాన్ని మన్నించి ఈ కార్యక్రమానికి హాజరు కావడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంగీకరించడం చాలా సంతోషకరమని తెలిపారు.

# తీరిన ప్రయాణికుల కష్టాలు

★ తిప్పాయిగూడ-చౌటుప్పల్ బస్సు సర్వీస్ పునరుద్దరణ

★ బస్సు పునరుద్దరణకు కృషి చేసిన ఏసీపీ కేవీపీ రాజు, సీఐ మధు

★ హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్థులు




మంచాల, మేజర్ న్యూస్ (పిబ్రవరి 01) : ఇబ్రహీంపట్నం నుండి తిప్పాయిగూడ మీదుగా చౌటుప్పల్ వరకు వెళ్లె ఆర్టీసీ బస్సు సర్వీస్‌ను పునరుద్ధరించడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు శనివారం తిప్పాయిగూడ గ్రామస్థులతో కలిసి సీఐ ఎ మధు బస్సు సర్వీస్‌ను ప్రారంభించారు. కరోన సమయంలో బస్సు సర్వీస్‌ను నిలిపివేయడంతో గ్రామస్థులు, ప్రయాణికులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, దీంతో గ్రామస్థుల కోరిక మేరకు ఏసీపీ కేవీపీ రాజు, సీఐ మధు ప్రత్యేక చొరవ తీసుకొని టీజీఎస్‌ఆర్టీసీ అధికారులను కలిసి సమస్యను వివరించారు. స్పందించిన అధికారులు ప్రయాణికుల సౌకర్యార్థం బస్సు సర్వీస్‌ను శనివారం ప్రారంభించారు. దీంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ.. ఏసీపీ కేవీపీ రాజు, సీఐ మధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు గోర వీరేష్ గౌడ్, జెనిగె కొమురయ్య, ఆవుల యాదయ్య, గోరెంకల చంద్రయ్య, గజ్జి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## చలో హదరాబాద్ వాల్ పోస్టర్ విడుదల



కొందుర్గు, మేజర్ న్యూస్ ( పిబ్రవరి 01) : మండల కేంద్రం అంబెద్కర్ చౌరస్తాలో ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షులు ఆనేగాళ్ళ ఆనంద్ ఆధ్వర్యంలో శనివారం చలో హైదరాబాద్ వాల్ పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆనంద్ మాదిగ మాట్లాడుతూ... ఎస్సి వర్గీకరణ కోసం ఐకమత్యంతో పోరాటం చేద్దామని అన్నారు. వేల గొంతులు లక్ష డప్పులతో పోరాటం మారు మ్రోగాలని పేర్కోన్నారు. ఎస్సి వర్గీకరణ పూర్తిగా సాధించేవరకు పోరాటం ఆగదని తెలపారు. ప్రతి ఒక్కరు పోరాటంలో పాటుపంచుకుని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాదిగల నాయకులు పాల్గోన్నారు.

## కేంద్ర బడ్జెట్‌తో ఉద్యోగ ఉపాధ్యాయులకు ఊరట

-టీపీయూఎస్ గౌరవ అధ్యక్షులు గణపురం సురధీర్



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 1): కేంద్ర ప్రభుత్వం శనివారం ప్రకటించిన బడ్జెట్‌లో ఉద్యోగ ఉపాధ్యాయులకు ఊరట కలిగించిందని టీపీయూఎస్ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు గణపురం సురధీర్ అన్నారు. రూ.12లక్షల వార్షిక ఆదాయం కలిగిన ఉద్యోగులకు ఆదాయ పన్ను నుంచి మినహాయింపు ఇచ్చిందన్నారు. పన్ను స్లాబ్‌లను రూ.3లక్షల నుంచి రూ.4లక్షలకు పెంచి ఊరట కలిగించిందన్నారు. పొదుపుల ద్వారా వచ్చే మినహాయింపు పెంచకపోవడం, సీపీఎస్ ఉద్యోగులకు స్టాండర్డ్ డిడక్షన్ పెంచకపోవడం వల్ల ఉపాధ్యాయులకు ఇబ్బందికరమేనన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్‌లో వేతన జీవులకు ఊరట కలిగించిందన్నారు.

# ఈ నెల 3న దొడ్లపహాడ్‌లో ఆలయ తృతీయ వార్షికోత్సవ వేడుకలు

★పాండురంగవిఠలేశ్వర రామలింగేశ్వర, ప్రసన్నాంజనేయ ఆలయ పునఃనిర్మాణానికి మూడేండ్లు పూర్తి ★వార్షికోత్సవానికి భక్తులు, గ్రామస్థులంతా తరలివచ్చి విజయవంతం చేయాలి : మాజీ సర్పంచ్ గజ్జె విజయనిరంజన్‌గౌడ్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 01): మాడ్గుల మండలం దొడ్లపహాడ్ గ్రామంలో పునఃనిర్మితమైన పాండు రంగవిఠలేశ్వర రామ లింగేశ్వర, ప్రసన్నాం జనేయ స్వామి ఆలయ తృతీయ వార్షి కోత్సవ వేడుకలను ఈనెల 3న వైభవంగా నిర్వహించేలా ఆలయ కమిటి, గ్రామపెద్దల ఆధ్వర్యంలో ఏర్పాట్లుగావిస్తున్నట్లు దొడ్లపహాడ్ తాజా మాజీ సర్పంచ్ గజ్జె విజయనిరంజన్‌గౌడ్ తెలిపారు. స్వామివారి ఆలయ పునఃనిర్మితమైన మూడేండ్లు పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న ఈ వేడుకల్లో భాగంగా ఉదయం నుండి స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలతో పాటు శివపార్వతుల కళ్యాణోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందని మాజీ సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి దొడ్లపహాడ్ గ్రామస్థులు, నాయకులతో పాటు మండలంలోని అన్ని గ్రామాల భక్తులు తరలివచ్చి విజయవంతం చేయాలని మాజీ సర్పంచ్ విజయనిరంజన్‌గౌడ్ కోరారు.

## ఘనంగా మార్కండేయ మహర్షి జయంతి వేడుకలు



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 01) : శ్రీ మార్కండేయ మహర్షి జయంతిని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలో ఘనంగా నిర్వహించారు. డివిజన్ పరిధిలోని భావనరుషిలోని శ్రీ మార్కండేయ పద్మశాలి ట్రస్ట్ భవనం కార్యాలయంలో జయంతి వేడుకలను చేపట్టారు. ఈ సందర్భంగా మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. భక్త మార్కండేయను ఆదర్శంగా తీసుకొని భక్తిమార్గంలో నడువాలన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు కాశిగారి యాదగిరి, ఉస్కెమూరి విజయ్‌కుమార్, కొంపల్లి జగదీష్, ఏర్వ కుమారస్వామి, సామల యాదయ్య, గంజి రాజు, సిద్ధిరాల రాజ్‌కుమార్, సిరిసల నారాయణ, బిర్రు రాధాకృష్ణ, కొంకటి ఆంజనేయులు, బండారి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## హోర్డింగ్ స్తంభాన్ని కారు ఢీకొన్న ఘటనలో ఒకరు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 01) : అదుపుతప్పిన కారు డివైడర్‌ను మధ్యలో హోర్డింగ్ బోర్డును ఢీకొంది. ఈ ఘటనలో ఓ డాక్టర్ మృతి చెందగా, మరొకరు తీవ్ర గాయాలకు గురయ్యారు. ఈ సంఘటన నార్సింగి పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బాచుపల్లికి చెందిన వీ.జస్వంత్(24), ఎల్బీనగర్‌కు చెందిన భూమికలు ఎల్బీనగర్ కామినేని ఆసుపత్రిలో హౌస్ సర్జన్లుగా పని చేస్తున్నారు. కాగా శంకర్‌పల్లిలో జరిగిన ఓ వివాహ వేడుకకు హాజరై శనివారం తెల్లవారుజామున 4.30 గంటల ప్రాంతంలో తిరిగి వస్తుండగా ఖానాపూర్ వద్దకు రాగానే కారు అదుపు తప్పి రోడ్డు మధ్యలోని డివైడర్ పైన ఉన్న హోర్డింగ్ పోల్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో జస్వంత్ అక్కడికక్కడే మృతి చెందగా, భూమిక తీవ్ర గాయాలకు గురైంది. విషయాన్ని తోటి ప్రయాణికులు పోలీసులకు సమాచారం అందజేశారు. ఈ మేరకు సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు భూమికను చికిత్స నిమిత్తం కాంటినెంటల్ ఆసుపత్రికి తరలించారు. జస్వంత్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. ఈ మేరకు కేసు దర్యాప్తులో ఉంది.

## గరిగుట్ట పెద్దమ్మ తల్లి ఆలయాన్ని సందర్శించిన మున్సిపల్ కమిషనర్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 01):ఈ నెల 8వ తారీఖు నుండి నిర్వహించే గరిగుట్ట పెద్దమ్మ తల్లి జాతర సందర్భంగా ఆలయ పరిసర ప్రాంతాలలో పూర్తి ఏర్పాట్లు చేస్తున్నట్లు జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ బి వెంకట్రామ్ అన్నారు. శనివారం మున్సిపల్ కమిషనర్, సిబ్బందితో కలిసి గరిగుట్ట పెద్దమ్మతల్లి ఆలయాన్ని సందర్శించి, అమ్మవారికి పూజలు నిర్వహించారు. జాతర సందర్భంగా అమ్మవారి ఆలయాన్ని రంగురంగులతో అలంకరించి, జాతరకు వచ్చే భక్తులకు మంచినీటి సదుపాయం, లైటింగ్ తదితర ఏర్పాట్లను పూర్తి చేయాలని మున్సిపల్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి కరణ్ కోట్ విటల్ బాబా, ఎన్విరాన్మెంటల్ అధికారి శ్రీనివాస్, సూపర్వైజర్ బి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో నులిపురుగుల నివారణ కోసం ప్రత్యేక చర్యలు

- ఫిబ్రవరి 10 నుండి 17 వరకు 1-19 ఏళ్ల పిల్లలకు అల్బెండజోల్ మాత్రల పంపిణీ
- జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 01)ః మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లాలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఈ నెల 10 నుంచి 17 వరకు 1-19 సంవత్సరాల పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా తెలిపారు. శనివారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో నేషనల్ వామింగ్ డే సమీక్షా సమావేశం జరిగింది. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ టీ. రఘునాథ స్వామి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కాలేజీల్లో మాత్రల పంపిణీ చేపట్టాలని సూచించారు. అలాగే ఆశా, అంగన్‌వాడీ వర్కర్లు ఇంటింటికి వెళ్లి పిల్లలకు మాత్రలు అందించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. 1-2 సంవత్సరాల చిన్నారులకు సగం మాత్ర, 2-3 ఏళ్ల వారికి మాత్ర పొడి చేసి, 3-19 ఏళ్ల పిల్లలకు మాత్రలు చప్పరించాలని తెలిపారు. ఫిబ్రవరి 17న మాప్-అప్ డే నిర్వహించి, ముందుగా మాత్రలు పొందని పిల్లలకు అందించాలని అదనపు కలెక్టర్ సూచించారు. జిల్లాలో శిశు మరణాలపై సమీక్ష:అనంతరం జిల్లాలో శిశు మరణాల పరిస్థితిని సమీక్షించిన అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, చిన్న చిన్న సమస్యల కారణంగా శిశువులు మృతి చెందకుండా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. గర్భిణీలు ఆసుపత్రులకు వచ్చిన ప్రతిసారి, కుటుంబ సభ్యులకు కూడా శిశు సంరక్షణపై పూర్తి సమాచారం ఇవ్వాలన్నారు. జిల్లాలో 5 శిశు మరణాలు నమోదయ్యాయి. అందులో రెండు వలసదారుల పిల్లలవి అని అదనపు కలెక్టర్ రాధిక తెలిపారు. వలసదారులకు కూడా తగిన వైద్య సేవలు అందించాలన్నారు. శిశువుల్లో ఆరోగ్య సమస్యలు కనబడిన వెంటనే చికిత్స అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలి అని ఆమె అధికారులకు సూచించారు.



# ఘనంగా అయ్యగళ్ల భీమయ్య జన్మదిన వేడుకలు

- అభిమానుల శుభాకాంక్షల వెల్లువ



యాలాల మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 01)ః మండలం పరిధిలోని తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన అయ్యగళ్ల భీమయ్య కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు పుట్టిన రోజు వేడుకలను చెన్నారం అనిల్ కుమార్ గార్డెన్ లో శనివారం ఘనంగా అభిమానులు,కాంగ్రెస్ నాయకుల మధ్య అయ్యగళ్ల భీమయ్యను శాలువాతో సన్మానించి వారి సమక్షంలో కేక్ కట్ చేశారు. కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా.... తాండూరు కాంగ్రెస్ బి బ్లాక్ అధ్యక్షులు చెన్నారం అనిల్ కుమార్ మాట్లాడుతూ... దళిత జాతి ఆశా కిరణమా బడుగు బలహీన వర్గాల ఆణిముత్యమా కులం మతం వర్గ విభేదాలు లేకుండా నీ దరి చేరిన ప్రతి ఒక్కరికి నేనున్నానని అండగా నిలుస్తూ ప్రశ్నించే గొంతుకగా, నీతిగా నిజాయితీగా రాజకీయంలో క్రియాశీలక పాత్ర పోషిస్తూ,ప్రతి సమస్య పైన పోరా టం చేసి తనకంటూ ఒక గుర్తింపు సాధించి,యాలాల్ మండల ప్రజల మన్ననలు పొందుతున్న యాలాల్ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు భీమన్న అభిమానులు ఆయననుమర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చాల ను అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు అభిమానులు పార్టీ శ్రేణులు, నాయకులు పాల్గొన్నారు, ఈకార్యక్రమంలో యాలాల సహకార సంఘం చైర్మన్ సురేందర్ రెడ్డి, జిల్లా మత్స్యకార సహకార సంఘం చైర్మన్ అగ్గనూర్ శ్రీధర్ ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాంగ్రెస్ బి బ్లాక్ అధ్యక్షులు చెన్నారం అనిల్ కుమార్,డాక్టర్ సంపత్ కుమార్,గురురాజ్ జోషి, ముకుందాపూర్ సాయిలు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొగులప్ప,జక్కేపల్లి మహిపాల్,యాదవ్ జుంటుపల్లి ఆశప్ప,విజయ్ కుమార్,సురేష్,శేఖర్ గౌడ్, పగిడిపల్లి నర్సిములు, సత్యనారాయణ రెడ్డి, రఘురామ్ రెడ్డి, అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ నిర్మాణానికి భూమి పూజ



యాలాల మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 01)ః

మండలం పరిధిలోని జుంటుపల్లి శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆవరణంలో రూ.3లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మాణానికి యాలాల సహకార సంఘం చైర్మన్ సురేందర్ రెడ్డి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో పబ్లిక్ టాయిలెట్ కాంప్లెక్స్‌ల ద్వారా పారిశుద్ధ్య సౌకర్యాలు కల్పించడం అత్యంత అనుకూలమైన ఎంపిక. ఇటువంటి సముదాయాలు బహిరంగ ప్రదేశాలు,మార్కెట్‌లు, టాక్సీ స్టాండ్‌లు మొదలైన వాటి వద్ద ఉపయోగకరమైన విలువైన స్థలం ఎంపిక చేస్తారన్నారు. ఈకార్యక్రమంలో దేవాదాయ శాఖ ఈవో రాజేందర్ రెడ్డి,అలయ చైర్మన్ శ్యాంసుందర్ రావు,ఫ్యామిలీ ఫౌండర్ సభ్యులు జుంటుపల్లి మాజీ సర్పంచ్ రాఘవేందర్ రావు,హన్మంత్ రావు, ఆలయ అర్చకులు వదిరాజ్ జోషి, తాండూరు మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు నర్సిరెడ్డి,జెక్కపల్లి మహిపాల్ యాదవ్,జుంటుపల్లి మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి,అధికారులు ఏపీఓ జనార్దన్ రెడ్డి,శ్రవణ్, నీలకంఠం, ఫీల్డ్ అసిస్టెంట్ శేఖర్ గౌడ్, అగ్గనూరు వెంకట్ జుంటుపల్లి విజయ్ కుమార్, సురేష్,ఎల్లప్ప ప్రకాష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 7న 'లక్ష డప్పులు, వేయి గొంతులకు' తరలి రండి



కొడంగల్, ఫిబ్రవరి 1 (మేజర్ న్యూస్):

ఎస్సీ రిజర్వేషన్‌లను ఏబీసీడీలుగా వర్గీకరించాలని సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలని కోరుతూ ఈ నెల 7న హైదరాబాద్‌లో తలపెట్టిన లక్ష డప్పులు, వేయి గొంతులకు తరలి రావాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు మల్కప్ప, కార్యదర్శి ఆర్.అంజి, అంబేడ్కర్ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు యు.రమేశ్‌బాబు తదితరులు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక అంబేడ్కర్ చౌరస్తాలో లక్ష డప్పులు, వేయి గొంతులు కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్‌లపై సానుకూల తీర్పును ఇచ్చిందన్నారు. రిజర్వేషన్‌లపై ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడంతో మాదిగలకు అన్యాయం జరుగుతుందన్నారు. వర్గీకరణపై కాలయాపన చేయకుండా వెంటనే ఎస్సీ రిజర్వేషన్‌లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 7న హైదరాబాద్‌లో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో చేపట్టే లక్ష డప్పులు, వేయి గొంతులకు మాదిగ, మాదిగ ఉపకులాల వారు అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీవీఎంసీ సభ్యుడు కె.దస్తప్ప, మాజీ సర్పంచ్ రమేశ్‌బాబు, మధు, శ్రీనివాస్, యేసు, చిన్నయ్య, కాశప్ప, సాయయిలు, సిద్దు, అశోక్, నాగేశ్, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

# దోమ నుండి కేటీఆర్ ప్రోగ్రాంకు..

- సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ రాజిరెడ్డి



దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 01)ః

కులకచర్ల మండలం దేశ్య నాయక్ తం డాలో జరిగే అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం కోసం కేటీర్ వస్తున్న ప్రోగ్రాంకు దోమ మండల కేంద్రం నుండి హాజరు అయినట్లు దోమ మండల సర్పంచ్‌ల సంగం అధ్యక్షులు కె. రాజిరెడ్డి తెలిపారు. దిర్సంపల్లి నాయకులు నావాజ్ రెడ్డి,లక్ష్మి నారాయణ గౌడ్, హన్మంత్, కొండా రెడ్డి, మిగతా నాయకు లు హాజరు అయ్యారు. బొంపల్లిలో కేటీర్‌కు శాలువా బొకే తో రాజిరెడ్డి తో పాటు పార్టీ అధ్యక్షులు గోపాల్ గౌడ్,ఖాజాపాషా తదితరులు ఆహ్వానించారు. కేటీర్ కార్యక్రమం కు విశేష ఆదరణ లభించినట్లు బాస్ పల్లి, గొడగొని పల్లి, మోత్కూర్,గ్రామాల్లో ప్రజలు బ్రహ్మ రథం పట్టారని రాజిరెడ్డి తెలిపారు.

## భౌతికదేహానికి నివాళులు అర్పించిన కేఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు రాజేశ్వరమ్మ



దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 01)ః

దోమ మండలపరిధిలోని మోత్కూర్ గ్రామంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు కొత్తపేట రామస్వామి కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం ఉదయం మరణించారు. ఈ విష యం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి భౌతిక దేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించిన కేఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు రాజేశ్వరమ్మ ఈ కార్యక్రమంలో రామకృష్ణ ధనేశ్వర్,లింగయ్య,ఆనంద్, సారంగి, మొగులయ్య, వెంకటయ్య, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 01)ః దోమ మండలపరిధిలో ని మోత్కూర్ గ్రామంలో పేద కుటుంబానికి చెందిన కటికే శేఖర్ జీ కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మధ్యాహ్నం మరణించారు. ఈ విష యం తెలుసుకొని తాను అందుబాటులో లేని కారణంగా తన అనుచరుల ను వారి ఇంటికి పంపించి ఆర్థిక సాయం అందించి వారి కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించిన కేఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు రాజేశ్వరమ్మ ఈ కార్యక్రమంలో లింగయ్య, వెంకటయ్య, బుగ్గేశ్వర్, వెంకటయ్య, ఆంజనేయు లు, సూర్య నాయక్,అమ్రు నాయక్, కుటుంబ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆధునిక హంగులతో నూతన గ్రంథాలయాన్ని తీర్చిదిద్దుకుందాం....

## ★జిల్లా కేంద్రం గ్రంథాలయాన్ని ఆకస్మీకంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



వికారాబాద్ జిల్లా ప్రతనిధి,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 01):ఆధునిక హంగులతో నూతన గ్రంథాలయాన్ని తీర్చిదిద్దుకుందామని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ పట్టణ కేంద్రంలోని జిల్లా గ్రంధాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వివిధ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న అభ్యర్థులతో కలెక్టర్ మాట్లాడుతూ..... వారికి కావలసిన అవసరాల గురించి అడిగి తెలుసుకున్నారు. యువత అభ్యర్ధన మేరకు గ్రంధాలయంలో అందుబాటులో ఉండే విధంగా రెండు కంప్యూటర్లను సమకూరుస్తానని ఆయన హామీ ఇచ్చారు. గ్రంధాలయంలో మౌలిక సదుపాయాల కోసం కృషి చేస్తానని తెలిపారు. గ్రంధాలయ నూతన భవనానికి సంబంధించి ప్రతిపాదనలు సమర్పించాలని ఆయన సూచించారు. పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులకు ఉపయోగపడే విధంగా సమాచార చిత్రపటాలను గోడలపై ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని కార్యదర్శి సురేష్ బాబుకు సూచించారు. తాను కూడా సివిల్స్ కు ప్రిపేర్ అయ్యే సమయంలో గ్రంధాలయాల్లోనే అభ్యసించానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గంధాల సంస్థ చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి, కార్యదర్శి సురేష్ బాబు లు ఉన్నారు.

# సమాజహితానికి పాటుపడేవారికి శివానుగ్రహం సిద్ధిస్తుంది

## – షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

నందిగామ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 01): సమాజహితానికి పాటుపడేవారికి శివాపుగ్రహం తప్పక సిద్ధిస్తుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వరంగసంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. భక్తి భావాలు, దైవ చింతనలు సమాజంలో శాంతి వెల్లివిరిసేందుకు దోహదం చేస్తాయని, సమాజహితాన్ని కాంక్షించి ప్రతి ఒక్కరు భక్తిభావాలు అలవర్చుకోవాలని ఆయన కోరారు. నందిగామ మండలం బుగ్గోనిగూడ గ్రామంలోని అన్నపూర్ణ కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన బుగ్గ సాలయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన పూజా కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి స్థానిక నాయకులతో కలిసి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈసందర్భంగా స్వామివారికి ఆయన ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి మాట్లాడుతూ శివయ్య చల్లని ఆశీర్వాదంతో ప్రజలందరికీ. లక్ష్మీ కటాక్షం సిద్ధించాలని, ఆకాంక్షించారు. అనంతరం భక్తులకు బుగ్గోని గూడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత బుగ్గ నర్సింహులు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి శివశంకర్‌గౌడ్, నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు బుగ్గ శ్రవణ్, రామ చంద్రి, బుగ్గ నరేష్, బుగ్గ కుమార్,



బుగ్గ శ్రీనివాస్ బుగ్గ యాదయ్య, భాస్కర్, శేఖర్, పసుల బుచ్చయ్య, అంజన్ గౌడ్, వీరేందర్‌గౌడ్, కొమ్ము కృష్ణ, కావలి కృష్ణ, గుండాల వేణుగోపాల్, సాములయ్య, జాలగూడెం రాజు, పసుల పాండు, కె. పాండు, వడ్ల శేఖర్, వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

# కొర్రతాండ నూతన గ్రామపంచాయతిలో సేవలుప్రారంభం



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 01): మాడ్గుల మండలం కాట్రగానితాండ గ్రామపంచాయతిలో ఉన్న కొర్రతాండను ప్రత్యేక గ్రామపంచాయతిగా ఏర్పాటుచేస్తూ గత ప్రభుత్వం గెజిట్ విడుదల చేసిన విషయం విధితమే. కాగా రెవెన్యూ, సరిహద్దు, ఇతర అంశాల ప్రక్రియ పూర్తి అనంతరం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మాడ్గుల మండలపరిషత్ అభివృద్ధి అధికారిణి పద్మావతి , మండలపంచాయతి అధికారి వేజన్నలు శనివారం కొర్రతాండ నూతన గ్రామపంచాయతిలో సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానికంగా వున్న ప్రభుత్వభవనంలో గ్రామపంచాయతి కార్యాలయ సేవలను వారు పంచాయతి కార్యదర్శి పుష్పలత, తాండవాసులు, నాయకులతో కలిసి ఆరంభించారు. ఈ సందర్భంగా ఎంపిఓ వేజన్న మాట్లాడుతూ కొర్రతాండ నూతన గ్రామపంచాయతితో కలుపుకొని మాడ్గుల మండలంలో మొత్తంగా 34 గ్రామపంచాయతిలు ఉన్నట్లు తెలిపారు. 8 వార్డులు కలిగిన ఈ నూతన గ్రామపంచాయతికి ప్రత్యేక అధికారిగా తానే వ్యవహరిస్తున్నట్లు,అదేవిధంగా కాట్రగానితాండ పంచాయతి కార్యదర్శి పుష్పలతకు ఇంచార్జ్ బాధ్యతలు అప్పగించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, పంచాయతి కార్యదర్శి, తాండవాసులు, నాయకులు పాల్గొన్నారు.

# సఫాయి కార్మికుల సమస్యలు తీర్చండి...





మణికొండ, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 1): సఫాయి కార్మికుల సమస్యలు తిర్చాలని సీతారాం దూళిపాళ అన్నారు. మణికొండ మున్సిపల్‌లోని బిఆర్ఎస్ నాయకులు కలిసి కట్టుగా చేపడుతున్న ప్రజాభిప్రాయం సేకరణలో భాగంగా సఫాయి కర్మచారుల సమస్యలు దృష్టికి రావడంతో మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్‌కి సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ మాట్లాడుతూ కార్మికులకు గత రెండు సంవత్సరాలుగా జీత బత్యాలు పెంచకుండా, ఉద్యోగ భద్రత కల్పించకుండా, జబ్బు పడితే ఇన్సురెన్సు లేకుండా నానా పాట్లు పడుతున్నారని వాపోయారు. వారికి న్యాయం చేయాలని కొరారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రసిడెంట్ కుంబగళ్ల ధనరాజ్, ప్రధాన కార్యదర్శి గుట్టమీది నరేందర్, మహిళా అధ్యక్షురాలు రూపారెడ్డి, సినియర్ నాయకులు అందె లక్ష్మణ్‌రావు, కీర్తిలతాగౌడ్, బుద్దోలు బబ్లు, మాల్యాద్రి నాయుడు, సంఘం శ్రీకాంత్, శ్రీనాథ్‌గౌడ్, ఏర్పుల శ్రీకాంత్, యాలల కిరణ్‌సుమ, భానుచందర్, షేక్ ఆరిఫ్, బాలాజీ, బొడ్డు శ్రీధర్, సుమన్, రమణారెడ్డి, రాజు, శ్రీశైలం విట్టల్ తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్‌కు బిఆర్ఎస్ నాయకులు ఘన స్వాగతం

## ▶▶ అధైర్య పడొద్దు–అండగా ఉంటా..
## ▶▶ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్





పూడూరు మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 01): బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు పూడుర్ మండల నాయకులు ఘన స్వాగతం పలికారు పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో గజమాల, గులాబీ పూల తో వర్షం కురిపిస్తూ స్వాగతం పలికారు. వికారాబాద్ జిల్లా పరిధిలోని అన్ని మండలాల ముఖ్య నేతలు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఆయన వెంట మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యులు సబితా ఇంద్రారెడ్డి. మాజీ ఎమ్మెల్యేలు మెతుకు ఆనంద్. పైలట్ రోహిత్ రెడ్డి. పట్నం నరేందర్ రెడ్డిలతో పాటు శ్రీనివాస్ గౌడ్, మహమ్మద్ అలీ, బాల్క సుమన్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, కొప్పుల అనిల్ రెడ్డి, శుభప్రద పటేల్ ఉన్నారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించి పరిగి నియోజకవర్గ కులకచర్ల మండలం దాస్య నాయక్ తండాలో ఏర్పాటుచేసిన అంబేద్కర్ విగ్రహావిష్కరణలో పాల్గొనేందుకు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మల్లేశం, మాజీ జడ్పిటిసి మేఘమాల, మాజీ సర్పంచులు బుచ్చన్న, భాస్కర్ రెడ్డి, సిహెచ్ నరసింహ, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు రాజేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు రైస్ అహ్మద్ ఖాన్, మాజీ కో–ఆప్షన్ సభ్యులు అన్వర్ అలీ, నాయకులు వెంకటయ్య లక్కం సత్యనారాయణ, రామిరెడ్డి, యూత్ ప్రెసిడెంట్ ప్రవీణ్, పాండు,అశోక్ హరికృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిర్యానీలో బొద్దింక....

## శ్రీ దుర్గా గ్రాండర్ హోటల్‌లో ఘటన



తాండూరు,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 01): తాండూర్ పట్టణంలోని శ్రీ దుర్గా గ్రాండర్ హోటల్ లో ఇంటికి పార్సల్ తీసుకున్న బిర్యానీలో బొద్దింక రావడంతో కస్టమర్ అవ్వకయ్యాడు. వికారాబాద్ జిల్లా తాండూర్‌లో ప్రసిద్ది చెందిన శ్రీ దుర్గా గ్రాండర్ హోటల్ లో మండలానికి చెందిన ఓ నాయకుడు బిర్యానీని ఇంటికి పార్సల్ ఆర్డర్ ఇవ్వగా ఇంటికి వెళ్లి బిర్యాని వేరు చేసే క్రమంలో బొద్దింక రావటంతో ఆ నాయకుడు అవ్వక్కయి హోటల్ నిర్వాహకులు పై మండిపడ్డాడు. హోటల్ నిర్వాహకులు సరైన సమాధానం ఇవ్వకపోవడంతో మీడియాకు ఫోటోలను షేర్ చేశాడు. ఇకనైనా మున్సిపల్ సిబ్బంది హోటల్ నిర్వాణపై పర్యవేక్షణ చేయాలని డిమాండ్ చేశాడు.



# కారు బీభత్సం...

## ★వాచ్ మెన్ గుడిసెలోకి దూసుకెళ్లిన కారు,బాలుడి మృతి
## ★కేసు నమోదు చేసిన పోలీసులు

మేడిపల్లి,మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 01):రాత్రి సమయంలో ఓ కారు బీభత్సం సృష్టించి బాలుడు మృతికి కారణమైన సంఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మహబూబాద్ జిల్లా, పెద్దగూడురు మండలం గుండెంగా తేజావత్ రాంసీంగ్ తండా గ్రామానికి చెందిన వాంకుడోతు అశోక్ అనుషా దంపతులు పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలోని సీపీఅర్ఐ రోడ్డు ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న ఒక బిల్డింగ్ వద్ద వాచ్ మెన్ గా పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో శుక్రవారం నాడు రాత్రి 10.30 గంటల సమయంలో టీఎస్ 10 ఈపీ 7183 (ఐ 20 స్పోర్ట్స్) కారు అతివేగంగా వచ్చి గుడిసెలో నిద్రిస్తున్న వాచ్ మెన్ కుమారుడు అక్షీత్ (4) ను డికోట్టింది. దీంతో గుడిసెలో నిద్రిస్తున్న బాలుడి తలకు బలమైన గాయం కావడంతో వెంటనే స్థానిక ఆస్పత్రికి తరలించారు. బాలుడి పరిస్థితి విషమించడంతో అక్కడి నుండి గాంధీ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు జరుపుతున్నామని ఎస్ఐ తిరుపతయ్య తెలిపారు. బాలుడి మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం గాంధి కి తరలించినట్లు మేడిపల్లి పోలీస్‌లు తెలిపారు.

సూర్య
www.suryaa.com



# అన్నోజిగూడ శ్రీ గాయత్రీ దేవి ఆలయ వార్షికోత్సవ వేడుకలు ప్రారంభం



ద్వజారోహణం ప్రత్యేక పూజ కార్యక్రమంలో ఆలయ పూజారులు, మున్సిపాలిటీ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి. తదితరులు.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 01) : పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడలో శ్రీ గాయత్రీదేవి ఆలయం మూడు రోజుల వార్షికోత్సవ వేడుకలు శనివారం శ్రీ మాతాసేవాశ్రమం ట్రస్ట్ బోర్డు సభ్యులు శ్రీ గాయత్రీ తత్వానంద ఋషిదంపతులు ప్రత్యేక పూజలతో ప్రారంభించారు. ఈ సందర్భంగా పోచారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి ఆలయం వార్షికోత్సవ వేడుకలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 6:30 నిమిషాల నుండి గాయత్రీ దేవి అభిషేకం, నిత్యపూజ, గోపూజ, గణపతిపూజ, స్వస్తిపుణ్యాహవాచనం, అఖండ దీపారాధన, ధ్వజారోహణం, కలశ స్థాపన, అగ్ని ప్రతిష్ఠాపన, శ్రీగాయత్రీహవనము, లక్ష కుంకుమార్చన నిర్వహించారు. అనంతరం మంత్రపుష్పం తీర్థప్రసాదలు అందించారు. రెండవ రోజున ఆదివారం మహా చండీవాహనము, సామూహిక కుంకుమార్చనలు, లక్ష పుష్పార్చన పూజలు ఉంటాయని, మూడవ రోజున సోమవారం రుద్ర వాహనము, సామూహిక కుంకుమార్చనలు, లక్ష ఫలార్చన, పుర్ణాహుతి ప్రత్యేక పూజా కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి ఆశీస్సు పోందాలని ఆలయ పూజారులు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బోయపల్లి సత్తిరెడ్డి, కొంతం అంజిరెడ్డి, బోయపల్లి రాజేశ్వర్‌రెడ్డి, ఆకిటి బాల్‌రెడ్డి, సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, బొక్క ప్రభాకర్ రెడ్డి, నల్లవెల్లి మురళి ముదిరాజ్, రఘురాం, సంతోష్ నాయక్, అర్జున్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, కార్తిక్ పంతులు, కౌశిక్ అర్చక బృందం, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



శ్రీ గాయత్రీదేవి అమ్మవారు.



ప్రత్యేక పూజలో పాల్గొన్న పోచారం మున్సిపల్ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, తదితరులు.

# కుష్టు వ్యాధి గ్రస్తుల పట్ల వివక్ష చూపరాదు

- డాక్టర్ గోపాల్



బషీరాబాద్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 01): బషీరాబాద్ కుష్టు వ్యాధిపై అవగాహన అవసరమని నావల్గా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ గోపాల్ అన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో బాలికల ఉన్నత పాఠశాల, కేజీబీవీల్లో శనివారం రోజు కుష్టువ్యా ధిపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కుష్టు వ్యాధి గ్రస్తుల పట్ల వివక్ష చూపరాదని, వ్యాధి సోకిన వారిని సమీప ఆసుపత్రులకు తీసుకువచ్చి చికిత్స అందేలా చూడాలని సూచించారు. ఉపాధ్యాయులు, ఏఎన్‌ఎంలు, అంగన్వాడీ టీచర్లు, ఆశావర్కర్లు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# సామాజిక తనికీల్లో అంత డొల్లా...

- ఇష్టారాజ్యంగ వ్యవహరించిన ఫీల్డ్ అసిస్టెంటులు
- మస్టర్‌లపై కులీల సంతకాలు లేకుండనే నిధులు పక్కదారి
- త్వరల్లో రికవరి చేస్తాం :డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాస్



.పెద్దేముల్ మండల కేంద్రంలో జరుగుతున్న ఉపాధి హమి సామాజిక తనీఖీ.

పెద్దేముల్,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 01):మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి పథకంలో నిధులు పక్కదారి పడితే వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు నిధులు వెంటనే రికవరి చేయడం జరుగుతుందని డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాస్ అన్నారు.శనివారం పెద్దేముల్ మండల పరిషత్ ఆవరణలో 15వ విడుత ఉపాధి హమి సామాజిక తనికి(ప్రజావేధిక) కొనసాగింది. మండలంలోని తట్టెపల్లి, జైరాంతండా, మంబాపూర్, ఆత్మూర్, చైతన్యనగర్, బాయిమిదితండా,రెగోండి, మారేపల్లి, గాజీపూర్, మారేపల్లితండా, ఎర్రగోడుతండా, రుద్రారం, బుద్దారం,జనగాం, దుగ్గాపూర్,ఇందూరు,పాషాపూర్,ఇందూరు జైరాంతండాతో పాటు పలు గ్రామాలకు 2023-2024 సంవత్సరంకు సంబంధించిన సుమారు రూ. తొమ్మిదిన్నర కోట్ల పనులకు సామాజిక తనిఖీ జరిగింది.గ్రామాలల్లో చేపట్టిన ప్రతి పనిని, జరిగిన అవకతవకలను డీఆర్‌పీలు ప్రజా వేధికల్లో జిల్లా అధికారుల ముందు వినిపించారు. ఫీల్డ్ అసిస్టెంటులు, టెక్నికల్ అసిస్టెంటులు మస్టర్‌లపై కులీల సంతకాలు లేకుండా నిధులు చేశారని,గ్రామ పంచాయతి వర్కర్‌లకు ఫే మెంటు చేశారని,పాస్ ఆడర్‌లల్లో పీఓ సంతకాలు లేవని, తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగాణాలకు సంబందించిన బిల్లులు సక్రమంగ లేవని,నర్సరీలల్లో మొక్కల పెంపకంలో కూడ నిధులు పక్కదారి పట్టాయని డీఆర్‌పీలు ప్రజా వేధికల్లో వెలుగులోకి వచ్చాయి. మండలంలోని పలు గ్రామాలల్లో జరిగిన అవకతవకలపై ఉన్నతాధికారులు సుమారు 5 వేల నుండి సుమారు 10వేల వరకు జరిమానాలు వేసినట్లు సమాచారం.సామాజిక తనికి పూర్తి అయ్యో వరకు రాత్రి పది గంటలు అవుతుందని పూర్తి వివరాలను అధికారులు తెలియచేయాల్సి ఉంది.పూర్తి సమాచారం అదివారం తెలుపటం జరుగుతుందని మండల అధికారులు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాస్, అంబుడ్స్ మ్యాన్ రాములు, మండల ప్రత్యేకాధికారి సత్యనారాయణ, ఎంపీడీఓ జర్నప్ప, ఎస్ఆర్‌పీ రమేష్, ఏపీఓలు నర్సిములు,లక్ష్మిదేవి, ఈసీ కృష్ణ,టెక్నికల్ అసిస్టేంటులు విజయకుమార్, ప్రవీణ్‌కుమార్, మల్లెశం, ఆంజిలయ్య, సిద్దయ్య, శ్రావన్‌కుమార్‌తో పాటు ఆయా గ్రామాల పంచాయతి కార్యదర్శులు , ఫీల్ట్ అసిస్టేంటులు తదితరులు పాల్గోన్నారు.

# ఘనంగా అక్షర స్కూల్ వార్షికోత్సవం

- విద్యార్థులే భవిష్యత్తు పౌరులు

: ఏఎంసీ చైర్మన్ నర్సింలుయాదవ్



షామిర్‌పేట్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 01): మేడ్చల్ జిల్లా మూడుచింతలపల్లి మండలం జగంగూడ గ్రామంలోని అక్షర స్కూల్ 10వ వార్షికోత్సవ వేడుకలు అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులే భవిష్యత్తు పౌరులు. క్రమశిక్షణ, అంకితభావంతో విద్యను అభ్యసించి, సమాజానికి సేవ చేయాలి. తమ ప్రతిభను నిరూపించుకుని, తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలి అని సూచించారు. ప్రత్యేక అతిథిగా ఆహ్వానించిన పాఠశాల యాజమాన్యానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ వేడుకలో డీసీఎమ్మెస్ వైస్ చైర్మన్ మధుకర్ రెడ్డి, విశ్వ కంపెనీ అధినేత ఎర్ర నర్సింగ్ రావు, ఆస్పిరో కంపెనీ సీఈఓ సతీష్ రెడ్డి, అలాగే నాయకులు యూసుఫ్, జాఫర్, ఆదిల్, విష్ణు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శామీర్‌పేటలో ఘనంగా శ్రీ శివభక్త మార్కండేయ స్వామి జన్మదిన వేడుకలు



శామీర్‌పేట, మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 01): శామీర్‌పేటలో శ్రీశ్రీశ్రీ శివభక్త మార్కండేయ స్వామి జన్మదిన వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శనివారం మండల కేంద్రంలోని పెద్ద చెరువు ప్రాంతంలో ఉన్న శ్రీ శివభక్త మార్కండేయ దేవాలయంలో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు, జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలను శామీర్‌పేట పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కులబాంధవులు, గ్రామ పెద్దలు, భక్తులు హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఆలయ అభివృద్ధికి దాతలు ధనరూపేణా, వస్తురూపేణా విరాళాలు అందించి స్వామి వారి కృపకు పాత్రులు కావాలని శామీర్‌పేట పద్మశాలి సంఘం సభ్యులు కోరారు.

# సొంత నిధులతో అల్లపూర్ గ్రామానికి రోడ్డు సమస్య తీర్చిన కాంగ్రెస్ నాయకులు కోట్ల హన్మంతు



దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 01): మండలం లోని అల్లాపూర్ చెరువు కట్ట నుండి దౌల్తాబాద్‌కి వెళ్ళటానికి రాకుండా ముళ్ళచెట్లు అల్లుకపోవడంతో అల్లపూర్ గ్రామస్తులకు తీవ్ర సమస్యగా ఏర్పడింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాటూరు కోట్ల హన్మంతు రోడ్డు సమస్యను వివరించడంతో కాంగ్రెస్ నాయకులు కోట్ల హన్మంతు సొంత నిధులతో వెంటనే జెసిబి తో చెట్లను రోడ్డుకు ఇరువైపులా తొలగించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు కాంగ్రెస్ నాయకులు కోట్ల హన్మంతుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హన్మంతు, వీరేష్ రాజు కృష్ణ రాకేష్ శర్మ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పొన్నాల్ గ్రామంలో ఇండ్లు ఉన్న వారికే మంజూరైన ఇందిరమ్మ ఇండ్లు

- బత్తిని వేణు గౌడ్ ఆరోపణ



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి, 01): శామీర్‌పేట మండలం పొన్నాల్ గ్రామంలో ప్రభుత్వ పథకాల అమలులో అవకతవకలు చోటు చేసుకున్నాయని మాజీ కీసరగుట్ట ట్రస్ట్ బోర్డు సభ్యుడు బత్తిని వేణు గౌడ్ శనివారం ఆరోపించారు.ప్రభుత్వ పథకాలు నిజమైన లబ్ధిదారులకు అందకుండా, కేవలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మాత్రమే అందాయని విమర్శించారు. ఇందిరమ్మ ఇండ్లు ఇప్పటికే ఇళ్లు ఉన్నవారికే మంజూర య్యాయి అని, అసలైన గృహహీనులకు న్యాయం జరగలేదని అన్నారు. ఇప్పటికైనా అధికారులు పునఃసమీక్ష నిర్వహించి, అర్హులైన లబ్ధిదారులకు ఇండ్లు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు.

## మత్స్య మహిళా కార్మికుల సదస్సు విజయవంతం చేయాలి



శంషాబాద్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 01) : ఫిబ్రవరి 8న జరిగే మత్స్య మహిళా జాతీయ సదస్సు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నర్కుడ గ్రామంలో మత్స్య మహిళ సొసైటీ ఆధ్వర్యంలో మత్స్య మహిళా జాతీయ సదస్సు కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం జాతీయ నాయకుడు లెల్లెల బాలకృష్ణ రాష్ట్ర అధ్యక్షులు గోరింకల నరసింహ ఈ కార్యక్రమానికి పాల్గొని ఆయన మాట్లాడుతూ... మత్స్య సంపద దేశానికి కోట్లాది రూపాయల విదేశీ మారకద్రవ్యం అందిస్తున్నది మత్స్యకారులు కోట్లాది ప్రజలకు పౌష్టికాహారాన్ని అందిస్తున్నారు. పురుషులతో సమానంగా మహిళలు పనిచేస్తున్నారు చేపల ప్రాసెసింగ్ అందిస్తున్నారు కటింగ్ శుభ్రం చేయటం కొయ్య తలలు తొలచడం హోల్సేల్ రిటైల్ చేపల వ్యాపారం ప్రధానంగా చేపలు గంపల్లో నెత్తిన మోస్తూ వీధి వీధి తిరుగుతూ మరియు ఫుట్పాతులపై అమ్ముతూ అనేక ఈసటింపులకు వేధింపులకు గురవుతూ జీవిస్తున్నారు దేశవ్యాప్తంగా మత్స్య మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్తు ప్రణాళిక రూపొందించడానికి మన తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ నగరంలో ఫిబ్రవరి 8న మత్స్య మహిళల జాతీయ సదస్సు ఫిబ్రవరి 9న మత్స్యకారుల జాతీయస్థాయి సమావేశం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్నాము దేశంలోనే మొట్టమొదటిసారిగా రెండు రోజులపాటు 300 మంది మత్స్యకారుల మహిళలతో జరగబోతున్న ఈ సదస్సును విజయవంతం చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో నర్కుడ గ్రామ మధ్య సొసైటీ కార్యదర్శి నీరటి మల్లేష్ మత్స్య మహిళా సొసైటీ రాష్ట్ర నాయకురాలు నీరటి అనురాధ మరియు మత్స్య మహిళ సొసైటీ లా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు

★ పిఏసిఎస్ చైర్మెన్ వెదిరె హన్మంత్ రెడ్డి

★ రేపటి నుండి గ్రామాల్లో రీసర్వే : ఎంపిడివో బాలశంకర్



మంచాల, మేజర్ న్యూస్ (పిబ్రవరి 01) : అర్హత ఉన్న ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందాలని పిఏసిఎస్ చైర్మెన్ వెదిరె హన్మంత్ రెడ్డి, ఎంపిడివో బాలశంకర్ అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఆరు గ్యారంటీల అమలుపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రేపు సోమవారం నుండి పంచాయతీ కార్యదర్శులు, ఇందిరమ్మ కమిటీల ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు మొదలగు సంక్షేమ పథకాల అర్హులను గుర్తించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ఎంపిక చేయడంలో ఇండ్లు లేకుండా అద్దె ఇంట్లో ఉన్నవారికి, గుడిసెలో, పెంకుటిల్లు, రేకుల ఇళ్లలో ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అన్నారు. కావున ప్రజలు కూడా అధికారులకు, ఇందిరమ్మ కమిటీ సభ్యులకు సరైనా సమాచారం ఇచ్చి సహకరించాలనికోరారు. ఈ సమావేశంలో ఎంపివో ఉమారాణి, వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



## ఘనంగా భక్త మార్కండేయ జయంతి వేడుకలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 01):జల్ పల్లి మున్సిపాలిటీ, శ్రీరామ కాలనీలో శ్రీ భక్త మార్కండేయ స్వామి జయంతి వేడుకలను పద్మశాలి పొదుపు సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి పరస్పర సహాయక పొదుపు సంఘం ఆవరణలో పాలక మండలి సభ్యులు భక్త మార్కండేయ విగ్రహానికి పూలమాలవేసి, పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ. బ్రహ్మ తన నుదుటిన 16 సంవత్సరాల ఆయుష్షు ఇచ్చినప్పటికీ మార్కండేయ స్వామి శివారాధన, భక్తి శ్రద్ధలతో, నియమ నిష్ఠలతో గురువుల పట్ల వినయ విధేయలతో యమధర్మరాజుని ఎదురించి చిరంజీవిగా నిలిచాడు. మార్కండేయ పురాణం రాసి నేడు మానవజాతికి ఆదర్శప్రాయుడయ్యాడని కొనియాడారు. నేడు మార్కండేయ స్వామి పద్మశాలి నేతన్నలకు కుల దైవంగా పూజలు అందుకుంటున్నాడు.

## లక్ష డప్పులు వేల గొంతుల ప్రదర్శన విజయవంతం చేయాలి

–ఎమ్మార్పీఎస్ నాయకులు బ్యాతల శివశంకర్, ప్రవీణ్‌కుమార్



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 1): ఈనెల 7న హైదరాబాద్‌లో జరిగే లక్ష డప్పులు వేల గొంతుల ప్రదర్శనను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి బ్యాతల శివశంకర్ మాదిగ, మండల అధ్యక్షులు ఊరెంట ప్రవీణ్‌కుమార్ మాదిగ కోరారు. చేవెళ్లలో శనివారం లక్ష డప్పులు వేల గొంతుల పోస్టర్, కర పత్రాలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి వణుకు పుట్టేలా ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున్న తరలిరావాలని పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గీకరణ అమలుకై చేస్తున్న ప్రదర్శనను విజయవంతం చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో సీపీఐ నాయకులు రామస్వామి, సీనియర్ నాయకులు రమేష్, అనంతయ్య, రాములు, కటికె కృష్ణ, యాదయ్య, బాయికాడి యాదయ్య, ఆయా గ్రామాల అధ్యక్షులు, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## దాతల సహకారంతో పాఠశాలల అభివృద్ధి

–కుమ్మెర మాజీ సర్పంచ్ పాండుగౌడ్



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 1): పాఠశాలల అభివృద్ధికి దాతలు ముందుకు రావడం అభినందనీయమని కుమ్మెర మాజీ సర్పంచ్ పాండుగౌడ్ అన్నారు. మండల పరిధిలోని కుమ్మెర గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో అట్లేయాస్ ఇండియా వారి సహకారంతో రూ.25లక్షలతో పాఠశాల కంపౌండ్ హాల్, మరుగుదొడ్లు, స్కూల్ పెయింటింగ్, కంప్యూటర్, టీవీలను ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎన్‌సీఆర్ వైస్ ప్రెసిడెంట్ ఆశోక్‌కుమార్ హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రభుత్వ పాఠశాలలకు దాతల సహకారం అందించడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు ప్రభుత్వంతో పాటు దాతల సహకారం ఎంతో అవసరమన్నారు. అనంతరం పాఠశాలకు నిధులు అందించిన ఎన్‌సీఆర్ బృందానికి అభినందనలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ హన్మంత్‌రెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ బలరాం, మాజీ ఉపసర్పంచ్ కావలి శంకర్, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

## బిల్ కలెక్టర్‌ను సన్మానించిన షేక్ అఫ్జల్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 01):ఇటీవలే కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ బిఎల్ఓ గా అవార్డు అందుకున్న జల్ పల్లి మున్సిపాలిటీ బిల్ కలెక్టర్ నరేందర్ ను శనివారం మాజీ ఎంపీటీసీ షేక్ అఫ్జల్ కలిసి అభినందించి, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా షేక్ అఫ్జల్ మాట్లాడుతూ. మున్సిపాలిటీలో పని చేసే అధికారులు విధి నిర్వహణలో బాధ్యతగా ఉండాలని, అందుకు బిల్ కలెక్టర్ నరేందర్ ను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.

## మధ్యతరగతి, ఉద్యోగుల కు కేంద్ర బడ్జెట్ పెద్దపీట

★బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు సాధ మల్లారెడ్డి



కందుకూరు, మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 01): మధ్యతరగతి, ఉద్యోగ వర్గాలు, బలహీన వర్గాలు, మహిళలకు పెద్ద పీట వేస్తు అన్నీ వర్గాలను ఊరట కలిగించే కేంద్ర బడ్జెట్ ఉందని మాజీ సర్పంచ్, బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు సాధ మల్లారెడ్డి అన్నారు. శనివారం ఆయన పత్రికటనలో తెలుపుతూ...నరేంద్ర మోదీ సారథ్యంలోని ఎన్డీఎ ప్రభ్యుత్వం ఆర్థిక మంత్రి శ్రీమతి నిర్మల సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్‌దేశంలోని అన్ని వర్గాలకు మేలు చేసే విధంగా ఉందని మల్లారెడ్డి అన్నారు. ఈ రోజు కేంద్రంలోని నరేంద్రమోదీ సారథ్యంలో ఎన్డీయ ప్రభుత్వం ఆర్థిక మంత్రి వర్యులు శ్రీమతి నిర్మల సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ కేటాయింపులు జరిగాయన్నారు. అలగే పన్నుల శ్లాబ్స్ మినహాయింపులు , వైద్య ఆరోగ్య శాఖలకు సంబంధించి ప్రజలకూ ఉపయోగ పడే విధంగా కేటాయింపు ఉన్నాయని ఆయన అన్నారు.

## ఘనంగా ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు జయేందర్ జన్మదిన వేడుకలు



కందుకూరు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 01) ముదిరాజ్ మహాసభ రాష్ట్ర నాయకుడు కుర్నమోని జయేందర్ ముదిరాజ్ జన్మదిన వేడుకల సందర్భంగా శనివారం ముదిరాజ్ సంఘం మండల ప్రధాన కార్యదర్శి సురేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు పిట్టల పాండు ముదిరాజ్ పాల్గొని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, జయమ్మ జంగయ్య ముదిరాజ్, కార్యదర్శి ఎరగమోని నరసింహా ముదిరాజ్, యువత మండల ఉపాధ్యక్షుడు నరేందర్ ముదిరాజ్, హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకే సంక్షేమ పథకాలు అమలు

★ కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షుడు వింజమూరి రాంరెడ్డి

★ రేపటి నుండి గ్రామాల్లో సర్వే ★ పార్టీ శ్రేణులు సర్వేకు సహకరించాలని



మంచాల మేజర్ న్యూస్ (పిబ్రవరి 01) : నిజమైన అర్హులకే సంక్షేమ పథకాలు ఇవ్వడం జరుగుతుందని ఎవరూ కూడా ఆందోళన చెంద వద్దని కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షుడు వింజమూరి రాంరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. రేపటి నుండి గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఇంటింటికి తిరుగుతూ సంక్షేమ పథకాలకు అర్హులను గుర్తించడం కోసం గ్రామాల్లో సర్వే చేయడం జరుగుతుందన్నారు. పార్టీ శ్రేణులు కూడా సర్వే చేస్తున్న వారికి సహకరించాలని ఆయన కోరారు. సర్వేలో ఎలాంటి పక్షపాతం లేకుండా అర్హులను గుర్తించడంలో బాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మెన్ హన్మంత్ రెడ్డి, డైరెక్టర్ జెనిగె వెంకటేష్, మాజీ ఎంపిటిసి ఎద్మ నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# బాసూ మీ ఒళ్లు తగ్గాలి

● ఆరోగ్యంపై పెరుగుతున్న శ్రద్ధ ● విభిన్న మార్గాలను ఎంచుకుంటున్న ప్రజలు ● యూట్యూబ్లో ఆరోగ్య సూత్రాల వెతుకులాట ● ఉబ్బకాయలకు సూర్య దినపత్రిక ప్రత్యేక కథనం

తెలంగాణ ప్రజలలో ఆరోగ్యంపై శ్రద్ధ అమాంతం పెరిగింది. ఎక్కడ చూసినా ప్రజలు ఒళ్లు తగ్గాలి అనే ముచ్చట్లు సాగిస్తున్నారు. మరికొందరు ఒళ్లు ఎలా తగ్గాలి అనే మార్గాలను వెతుకుతున్నారు. కొందరు అయితే ఆహారం మానేయడం చేస్తున్నారు. ఇంకొందరు ఆహారంలో మార్పులు చేస్తున్నారు. చాలా మంది యూట్యూబ్లో వీడియోలను చూస్తున్నారు. ఒళ్లు తగ్గడానికి కొందరు ప్రవచించే సూత్రాలను అమలు చేస్తున్నారు. ఇలా పల్లె నుంచి పట్నం వరకు అంతా ఒళ్లు తగ్గడంపై దృష్టి సారించారు. నిజంగానే ప్రస్తుతం అనేక మంది ప్రజలు అధిక బరువు.. మధు మేహం..టెన్షన్..అధిక రక్తపోటు లాంటి సమస్యలతో బాధపడుతున్నారు. రోజురోజుకు ఈ సమస్య తీవ్ర రూపం దాల్చుతోంది. చక్కగా.. ఆరోగ్యంగా ఉన్న వ్యక్తులు కళ్ల ముందే రాలిపోతున్నారు. దీంతో ప్రజలలో భయం ప్రారంభమైంది. వెంటనే ఒళ్లు తగ్గాలని.. ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలనే భావన మొదలైంది. అధిక బరువు.. ప్రజలు పడుతున్న ఆరోగ్య పాట్లుపై సూర్య దినపత్రిక ప్రత్యేక కథనం

**మేడ్చల్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 1) :** ప్రపంచ దేశాలు ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్య ఊబకాయం.. మధుమేహం. ఈ మాటలు చెబుతున్నది వైద్యులు కాదు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ), జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వేలు. దీనిని బట్టి అధిక బరువు అనే సమస్య ఎలా పెరిగిపోతోంది. దీని భారిన పడుతున్న వారి సంఖ్య ఎలా పెరుగుతోంది అనేది స్పష్టమవుతోంది. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే గత సంవత్సరం ప్రకారం తాజా నివేదిక ప్రకారం దేశంలో 15 ఏళ్ల నుంచి 49 ఏళ్ల మధ్య ఉన్న వారిలో అధిక బరువు అనే సమస్య తీవ్రంగా ఉన్నట్లు గుర్తించారు. సాధారణ బరువు కంటే 25 కిలోలు అధికంగా ఉంటే ఊబకాయ సమస్యతో బాధపడుతున్నట్లు గుర్తిస్తారు. ఈ సర్వే నివేదిక ప్రకారం దేశ పురుషులలో 20 శాతం అధిక బరువుతో బాధపడుతున్నారు. మహిళలలో ఈ సమస్య మరింత అధికంగా ఉంది. దేశ మహిళల్లో 22 శాతం మంది అధిక బరువు సమస్యను ఎదుర్కొంటున్నారు. గ్రామీణ ప్రాంతాలతో పోల్చుకుంటే పట్టణాలలో ఈ సమస్య తీవ్రంగా ఉంది. అత్యంత వేగంగా విస్తరిస్తున సమస్యలలో అధిక బరువును పేర్కొంటున్నారు.



**ఊబకాయ సమస్యకు కారణాలు...:**

ఊబకాయ సమస్యకు ప్రధాన కారణం ఆహార అలవాట్లుగా పేర్కొంటున్నారు. కొందరిలో ఈ సమస్య వంశపారంపర్యగా వస్తున్నా ఎక్కువ శాతం మాత్రం ఆహారం కారణంగా వస్తున్నట్లు వైద్యులు గుర్తించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు ఎక్కువగా కొవ్వుతో కూడిన ఆహారం తీసుకోవడం, బయటి ఆహారంను సేవించడం(పిజ్జా, బర్గర్, శీతల పానీయాలు) కారణంగా సమస్య తీవ్రంగా మారుతోంది. మరికొందరిలో పనిచేస్తున్న ప్రదేశంలోని వాతావరణ పరిస్థితి కారణంగా కూడా సమస్య ఉత్పన్నమవుతోంది. నిత్యం ఉదయం నుంచి రాత్రి వరకు ఒకేచోట కూర్చొని పనిచేయడంతో సమస్య తీవ్రత పెరుగుతోంది. శరీరానికి పని చెప్పకపోవడం, వ్యాయామం లేకపోవడం కూడా సమస్యకు కారణంగా నిలుస్తోంది. కొందరిలో మాత్రమే జన్యూ లోపాల కారణంగా ఊబకాయ సమస్య తలెత్తుతోంది. సరైన నిద్ర లేకపోవడంతో సమస్య మరింత అధికంగా మారుతోంది. చిన్నారులలో ఆహారం అలవాట్లు, గంటల తరబడి టీవీలు చూడడం, కంప్యూటర్ ముందు కూర్చోవడం, ఫోన్లో ఆడుకోవడం, ట్యాబ్లో వీడియో గేమ్స్ గంటల తరబడి ఆడుకోవడం, శరీరంకు వ్యాయామం లేకపోవడంతో సమస్య తీవ్రమవుతోంది.

**ఆరోగ్యమే మహాభాగ్యం :**

ప్రస్తుతం ఎక్కడ చూసినా ఆరోగ్యంను కాపాడుకునేందుకు ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా పట్టణాలలో నివాసం ఉంటున్న వారంతా ఆరోగ్య సూత్రాలను పాటిస్తున్నారు. ఆహార అలవాట్లను పూర్తిగా మార్చి వేస్తున్నారు. ఉదయం.. సాయంత్రం వేళ వ్యాయామం, నడకకు ప్రాధాన్యం ఇస్తున్నారు. మరికొందరు ప్రత్యేక తరగతులకు హాజరవుతున్నారు. ప్రకృతి చికిత్స పేరుతో వెలుస్తున్న కేంద్రాలకు పరుగులు తీస్తున్నారు. యూట్యూబ్లో అధిక బరువును తట్టుకునేందుకు ఉన్న మార్గాలను అన్వేషిస్తున్నారు. ఇటీవల కాలంలో గొప్ప ప్రాచుర్యం పొందిన వీరమాచనేని రామక్రిష్ణ ఆహార విధానంపై ప్రజలు మక్కువ చూపిస్తున్నారు. ఆహారంలో మార్పులను చేసి మొలకెత్తిన విత్తనాలు, కొవ్వు తక్కువగా ఉన్న ఆహారం, రాగులు, జొన్నలు, సజ్జలతో కూడిన ఆహారంతో పాటు పూర్తిగా ద్రవ ఆహారంను తీసుకుంటున్నారు. శీతల పానీయాలు కాకుండా నిమ్మరసంతో పాటు పండ్ల రసాలు, కాకరకాయ, బీట్రూట్ రసాలను సేవిస్తున్నారు.

**ఆరోగ్య సమస్యలకు మూలం :**

అధిక బరువ(ఊబకాయం)తో అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కోవాల్సి ఉంటుంది. ముఖ్యంగా అధిక రక్తపోటు సమస్యతో పాటు మధుమేహం (టైప్..2) భారినపడాల్సి ఉంటుంది. వంశపారంపర్యంగా కాకుండా అధిక బరువుతో మధుమేహం వచ్చిన వారిని టైప్... వ్యాధిగ్రస్తులు గా పేర్కొంటారు. అధిక బరువుతో గుండె సంబంధ వ్యాధులు సైతం పెరుగుతాయి. అదే విధంగా కీళ్ల నొప్పులు సైతం ప్రారంభమవుతాయి. మహిళల్లో థైరాయిడ్ సమస్యకు అధిక బరువు కారణంగా నిలుస్తోంది. పురుషులలో నపుంసకత్వం పెరుగుతుంది. దేశంలోని ప్రతి నలుగురిలో ముగ్గురు అధిక బరువుతో బాధపడుతున్నట్లు నివేదికలు పేర్కొంటున్నారు. పట్టణ ప్రాంతాలలో 73 శాతం మంది ఈ సమస్య బారిన పడినట్లు.. ప్రతి ఇద్దరిలో ఒక పట్టణ వాసి ఊబకాయ సమస్యను ఎదుర్కొంటున్నారు.

# ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో జరగనున్న లక్షల డప్పులు, వేల గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

● మాదిగ సామాజికవర్గ యువ నాయకుడు మంచన్‌పల్లి సురేష్

వికారాబాద్,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 01): ఫిబ్రవరి 7న హైదరాబాద్ నగరంలో జరగనున్న లక్ష డప్పులు వెయ్యి గొంతులకార్యక్రమాన్ని పెద్ద ఎత్తున పార్టీలకు మరియు సంఘాలకు అతీతంగా విజయవంతం చేయాలని మాదిగ సామాజికవర్గ యువ నాయకుడు మంచన్ పల్లి సురేష్ ఫిలుపునిచ్చారు. శనివారం వికారాబాద్ క్లబ్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....30 ఏళ్ల సుదీర్ఘ పోరాటం తర్వాత సుప్రీంకోర్టు తీర్పు అనంతరం ఎస్సీ వర్గీకరణ సాధ్యం కానున్న తరుణంలో ప్రతి ఒక్క మాదిగ సామాజిక వర్గం చెందిన వ్యక్తి ఆ విజయంలో పాలు పంచుకోవాలని మంద కృష్ణ మాదిగకు మద్దతుగా నిలబడాలని పిలుపునిచ్చారు. చిన్నా పెద్ద తేడా లేకుండా ప్రతివ్యక్తి భుజాన డప్పు వేసుకోని కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. ఎలాంటి అపోహలకు తావివ్వకుండా ఎవరి వాటా వాళ్లు సమానంగా పంచుకొని అన్నదమ్ముళ్ల కలిసుందామన్నారు. ఎలాంటి ప్రలోభాలకు పదవులకు లొంగకుండా వర్గీకరణ ఏకైక లక్ష్యంగా అనేక ఆటుపోట్లు ఎదుర్కొని ఉద్యమాన్ని ఈ స్థాయికి తీసుకొచ్చిన ఘనత కృష్ణన్నదని, అలాంటి వ్యక్తికి మనమంతా బాసటగా నిలవాలని అన్ని వర్గాల నుంచి మద్దతు కూడా కడుతున్న వ్యక్తి అన్న అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు టి.ఆనంద్,మొరంగపల్లి కృష్ణ, జైపాల్,మాణిక్యం, ఆనంద్, తాంద్ర ప్రవీణ్, గోవర్ధన్, యాదయ్య, కృష్ణ, రవి, అమర్, వెంకటేష్, భాస్కర్, సురేందర్, నర్సిములు తదితరులు పాల్గొన్నారు.



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న మాదిగ సామాజిక వర్గ యువనాయకులు.

# ఉద్యోగులకు ఊరటనిచ్చే బడ్జెట్

● తపస్ దోమ మండల శాఖ



దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 01): 2025 –26 ఆర్థిక సంవత్సరానికి గాను శనివారం కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో సగటు వేతన జీవులకు ఎంతో ఊరట కలిగించేటువంటి అంశము ఇన్కమ్ టాక్స్ తగ్గింపు. గతంలో వార్షిక ఆదాయము ఏడు లక్షల లోపు ఉన్న వారు టాక్స్ మినహాయింపును పొందారు. ప్రస్తుత బడ్జెట్లో 12 లక్షల వార్షిక ఆదాయం ఉన్నవారు కూడా ఆదాయపన్ను నుండి పూర్తి రిబేట్ ప్రకటించడం ఎంతో ఆనందించాల్సిన విషయం. స్టాండర్డ్ డిడక్షన్ ను కలుపుకొని మరొక 75000 కూడా మినహాయింపు కలదు. అనగా మొత్తం 12 లక్షల 75 వేల రూపాయలు ఆదాయం ఉన్నవారు ఎలాంటి పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. గతంలో 12 లక్షల ఆదాయం ఉన్నవారు సుమారుగా 80 వేల రూపాయల టాక్స్ చెల్లించేవాళ్లు కానీ ప్రస్తుత బడ్జెట్లో టాక్స్ స్లాబ్ ప్రకారం వారు చెల్లించే టాక్స్ సున్నా. ఇది సగటు ఉద్యోగులకు వేతనజీవులకు ఎంతో ఊరట కలిగించే అంశం కాబట్టి తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం వికారాబాద్ జిల్లా శాఖ తరపున కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్‌కి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తపస్ దోమ మండల అధ్యక్షులు రామంజనేయులు తెలిపారు.

# మంద కృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు రావడం బడుగులకు దక్కిన గౌరవం

● ఎంఆర్‌పిఎస్ జిల్లా నాయకులు కిన్నెర రవీందర్



ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 01) : సామాజిక న్యాయం కోసం పోరాటం చేస్తున్న ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు రావడం బడుగులకు దిక్కిన గౌరవమని ఎంఆర్‌పి ఎస్ జిల్లా నాయకులు కిన్నెర రవీందర్ అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి కాచవాని సింగారంలోని తన వ్యక్తిగత కార్యాలయంలో శనివారం విలేకర్లతో మాట్లాడుతూ ఈ నెల 7న ఎల్‌బి స్టేడియం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు, లక్షల డప్పులు వేల గొంతులు మాదిగల సాంస్కృతిక ప్రదర్శన ర్యాలీ కార్యక్రమాన్ని మాదిగలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. మంద కృష్ణ లాంటి గొప్ప నాయకుని కేంద్ర ప్రభుత్వం గుర్తించి పద్మశ్రీ అవార్డు ప్రకటించడం హర్షనీయమని అన్నారు.

# బీసీల హక్కుల కోసం యుద్ధభేరి

– నేడు వరంగల్‌లో మహాసభ



కీసర, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి, 01):తెలంగాణలో బీసీల హక్కులు, రాజకీయ ప్రాధాన్యత, రాజ్యాధికారంలో వాటా పెంపు కోరుతూ నేడు ఆదివారం వరంగల్‌లో "బీసీ యుద్ధభేరి" మహాసభ జరుగనుంది. తీన్మార్ మల్లన్న నేతృత్వంలో నిర్వహించనున్న ఈ సభలో బడుగు, బలహీన వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని తమ మద్దతు తెలియజేయాలని బీసీల నేతలు పిలుపునిచ్చారు. గత 75 సంవత్సరాల స్వాతంత్ర భారత దేశంలో బీసీలను అణచివేతకు గురిచేయడం, అధికార కేంద్రముపైకి రానీయకుండా అడ్డుకోవడం వంటి చారిత్రక అన్యాయాలను అంతమొందించాల్సిన సమయం వచ్చిందని నేతలు అభిప్రాయపడ్డారు. రాజకీయ, ఆర్థిక, విద్య, పారిశ్రామిక రంగాల్లో బీసీలకు సముచిత స్థానం కల్పించాలనే డిమాండ్‌తో ఈ మహాసభ నిర్వహిస్తున్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే చూపిన మార్గంలో బీసీలు ఐక్యంగా ముందుకెళ్లాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఈ మహాసభ విజయవంతం చేయాలని కృషి చేస్తున్న చీర సురేష్ కురుమ (మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు), చాప భాస్కర్ యాదవ్ (బీసీ కులాల ఐక్య వేదిక, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు), చీర వినోద్ కురుమ (బీసీ కులాల ఐక్య వేదిక, మేడ్చల్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి), శంకర్ (బీసీ కులాల ఐక్య వేదిక, కీసర మండల నాయకులు) తదితరులు మహాసభకు బీసీ ప్రజలంతా తరలి రావాలని కోరారు.

# సమ్మె బాట పట్టనున్న 1962 ఉద్యోగులు

## –6నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలు

## –జిల్లా వ్యాప్తంగా 5 సంచార వాహన సేవలు

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 1): పశుసంపద పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తున్న సంచార పశువైద్య(1962) ఉద్యోగులకు వేతనాలు అందక నానఅవాస్థలు పడుతున్నారు. నిరంతరం మూగజీవాల సేవకు అంకితమవుతున్న ఉద్యోగులకు 6నెలలుగా జీతాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అరకొర జీతాలతో ఉద్యోగాలు చేస్తున్న వారికి నెలనెల జీతాలు రాకపోవడంతో కుటుంబాలను పోషించుకోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన 1962సంచార పశువైద్య వాహనాల సేవలతో ఎన్నో మూగజీవాల ప్రాణాలు కాపాడుతున్న వారికి జీతాలు ఇవ్వకపోవడం బాధాకరం. చాలిచాలని జీతాలు ఇచ్చి వారికి నెలనెలలు గడువు పెడితే వారి కుటుంబాలు ఎలా గడుస్తాయని వాపోతున్నారు. జీతం ఎప్పుడు వస్తుందో రాదో తెలియక అప్పులు చేస్తూ అర్థ అకలితో దయానీయ పరిస్థితి ఏర్పడింది. ప్రజాప్రభుత్వంలో అయిన తమ బ్రతుకులు మారుతాయని గంపెడు ఆశాలు పెట్టుకున్న 1962సిబ్బందికి నిరాశే మిగిల్చింది. ఇక చేసిందేమిలేక సిబ్బంది సమ్మెకు సిద్ధం అవుతున్నట్లు సమాచారం. సమ్మెకు దిగితే రాష్ట్రవ్యాప్తంగా పశువైద్య సేవలు నిలిచిపోయే ప్రమాదం ఉంది.




జిల్లా వ్యాప్తంగా 5 సంచార వాహన సేవలు.....

రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఐదు(1962) సంచార వాహనాలతో మూగజీవాలకు వైద్యసేవలు అందిస్తున్నాయి. ఒక్కో అంబులెన్స్‌లో ఒక డాక్టర్, ఫారవేట్, పైలట్, హెల్పర్ చొప్పు జిల్లాలో మొత్తం 20మందికి పైగా విధులు నిర్వర్తిస్తున్నారు. గ్రామాల్లో పశువులకు అత్యవసర సేవలు అందిస్తున్న వారికి ప్రభుత్వం తొందరగా నిధులు మంజూరు చేసి జీతాలు పెంచాలి. పెండింగ్‌లో ఉన్న ఆరు నెలల జీతాలను వెంటనే విడుదల చేయాలని కోరుతున్నారు.

# బాలకృష్ణకు పద్మభూషన్ అవార్డు రావడం తెలుగువారు గర్వించదగ్గ విషయం

★ టీడీపీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఇంచార్జీ చింతకింది చక్రపాణి



మంచాల, మేజర్ న్యూస్ (పిబ్రవరి 01) : నందమూరి బాలకృష్ణకు పద్మభూషన్ అవార్డు రావడం యావత్ తెలుగు ప్రజలు గర్వించదగ్గ విషయమని టీడీపీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఇంచార్జీ చింతకింది చక్రపాణి అన్నారు. శనివారం మండలంలోని నోముల గ్రామంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. బాలకృష్ణ 50 ఏళ్ల చలనచిత్ర చిత్ర పరిశ్రమలో ఎంతో నేర్పుతో, చాక చక్యంతో తనదైన శైలిలో నటనకు న్యాయం చేస్తూ, ఎన్నో అద్భుత విజయాలను, పురస్కారాలను అందుకున్నారని ఆయన వెల్లడించారు. రాజకీయ, సేవా రంగంలో మకుటం లేని మహారాజుగా వెలుగొందుతున్నారని కొనియాడారు. బాలకృష్ణ అభిమానులకు, తెలుగుదేశం పార్టీ నేతలకు ఈ క్షణం మరుపు రానిదంటూ వ్యాఖ్యానించారు. తన మాతృమూర్తి పేరుమీద క్యాన్సర్ హస్పిటల్‌ని స్థాపించి, రోగులకు సేవ చేయడంలో చేయూతనందిస్తున్న నందమూరి బాలకృష్ణకు కేంద్ర ప్రభుత్వం పద్మభూషన్ అవార్డు ప్రకటించడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేస్తూ, ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

# జర్నలిస్టుల సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలి



**-సమస్యలపై పోరాడే ఏకైక సంఘం టీడబ్ల్యూజేఎఫ్**

**-ఫెడరేషన్ బలోపేతానికి సమిష్టిగా కృషి చేయాలి**

**-సంఘానికి సభ్యత్వ నమోదు కీలకం**

**-టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య**

హైదరాబాద్, మేజర్ న్యూస్: రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యలపై త్వరలో ఉద్యమాలు తప్పవని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. రాబోయే రోజుల్లో జర్నలిస్టులకు మరిన్ని గడ్డు పరిస్థితులు వస్తాయని, ఈ విషయంలో జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. సమస్యలపై పోరాటాలు చేసేందుకు ఫెడరేషన్ నాయకత్వం సిద్దం కావాలని సూచించారు. శనివారం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం కేంద్రంలోని ధనలక్ష్మి ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన ఫెడరేషన్ స్థానిక ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ, రాను రాను జర్నలిస్టుల హక్కులు హరింపబడుతున్నాయని, పాలకులు ఏ ఒక్క సమస్యను పరిష్కరించకుండా దాటవేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రెండు సార్లు అధికారంలో కొనసాగిన గత ప్రభుత్వాలు జర్నలిస్టుల సమస్యలను పూర్తిగా విస్మరించి తీరని అన్యాయం చేసిందని, ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా జర్నలిస్టులకు కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు,హెల్త్ కార్డులు ఇవ్వలేక పోయిందని, జీవో 239 సమీక్ష పేరుతో కమిటీ వేసి కాలయాపన చేస్తుందని విమర్శించారు. రాబోయే ఒకటి, రెండు నెలలు జర్నలిస్టులకు కీలకమని, ఎందుకంటే అక్రెడిటేషన్ కార్డులను బాగా తగ్గిస్తారనే ప్రచారం జరుగుతోందని అన్నారు. అక్రెడిటేషన్లు తగ్గిస్తే ఊరుకునేది లేదని, రాష్ట్రవ్యాపితంగా ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, పెన్షన్ స్కీం, హెల్త్ కార్డులు, దాడుల నివారణకు ప్రత్యేక కమిటీలు, జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం తదితర డిమాండ్ల సాధనకై ఫెడరేషన్ ఆధ్వర్యంలో బలమైన ఉద్యమాలు చేయాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. ఫెడరేషన్ బలోపేతానికి ప్రతి జిల్లా, నియోజకవర్గాల్లో జర్నలిస్టులంతా కలిసిరావాలని, ఉద్యమాల్లో భాగస్వాములు కావాలని కోరారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా సంయుక్త కార్యదర్శి వంగాల వెంకన్న, రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు జి. జమున, ఓరుగంటి సుభాష్ , పి.వెంకన్న, వై.అశోక్.ఎ.రాములు, పి. శశి, జి.క్రాంతి, వై.యాకస్వామి తదితరులు పాల్గొన్నారు.

అడ్ హాక్ కమిటీ ఎన్నిక

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ తుంగతుర్తి నియోజకవర్గం అడ్ హాక్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక్కెంది. కన్వీనర్ గా వంగాల వెంకన్న(జ్యోతి దినపత్రిక), కో–కన్వీనర్లుగా పల్లా సత్యనారాయణ(సూర్య),అబ్బగాని వేణు(తెలంగాణవార్త), షేక్ జాని ఎన్నికయ్యారు. అడ్ హాక్ కమిటీ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో సభ్యత్వ నమోదు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి నియోజకవర్గం మహాసభ, నూతన కమిటీ ఎన్నిక ప్రక్రియను జరపాలని సమావేశం తీర్మానించింది.

# నిరంతరం నూతనత్వం కోసం నా అన్వేషణ - సుప్రసిద్ధ కవి, విమర్శకులు ఏటుకూరి ప్రసాద్

ముషీరాబాద్ /మేజర్ న్యూస్ :సాహిత్య సృజన, పరిశోధన, బోధన ఇలా ఎ రంగంలోనైనా నిరంతరం నూతనత్వం కోసం అన్వేషించడమే 8 దశాబ్దాలుగా నా వాఙ్మయ కృషికి ప్రేరణ అని సుప్రసిద్ధ కవి, విమర్శకుడు, వక్త, పరిశోధకుడు, నవచేతన పబ్లిషింగ్ హౌస్ ఎడిటర్ డాక్టర్ ఏటుకూరి ప్రసాద్ తెలిపారు. కళ కళకోసం కాదని, ప్రజల కోసమన్నది తన ప్రగాఢ విశ్వాసమన్నారు. సాహిత్య ప్రయోజనం సమసమాజ నిర్మాణమన్నది నా లక్ష్యం' అంటూ తన జీవిత, సాహిత్య విశేషాలను విశదీకరించారు. ప్రజా ఉద్యమాలకు అవసరమైన పాటలు, సాహిత్య ప్రయోజనం కోసం 100కు పైగా విమర్శ వ్యాసాలు రాసినప్పటికీ 'అరసం నా చిరునామా అని, మార్క్సిజం నా ఊపిరి' అంటూ ఏటుకూరి ప్రసాద్ వివరించారు.శనివారం రవీంద్ర భారతి సమావేశ మందిరంలో కేంద్ర సాహిత్య అకాడమీ, తెలంగాణ రాష్ట్ర భాష, సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో 'విమర్శకుడి (ఏటుకూరి ప్రసాద్) తో ఒక సాయంత్రం' కార్యక్రమం జరిగింది.

# లక్ష డప్పుల గొంతుల సన్నాహక సదస్సును విజయవంతం చేయాలి

– ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ మండల ఇంచార్జ్ పుట్లగారి గణేష్ మాదిగ




గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 01) : ఎమ్మార్పీఎస్ నాయకులు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఈ నెల 7 వ తేదీన ఎల్బీ స్టేడియం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించబోయే లక్ష డప్పుల గొంతుల సన్నాహక సదస్సును విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ మండల ఇంచార్జ్ పుట్లగారి గణేష్ మాదిగ అన్నారు. ఈ మేరకు గండిపేట్ మండల పరిధిలోని మంచిరేవులలో ఇంటింటి ప్రదర్శన ఇస్తూ ప్రతి ఒక్కరూ తప్పకుండా హాజరు కావాలని ఆయన గ్రామ అధ్యక్షులు రజనీకాంత్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ తరలిరావాలన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసి మాదిగల గళాన్ని తెలియజేయాల్సిన అవసరం ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధికార ప్రతినిధి నర్సింగ్‌రావు మాదిగ, రత్న మాదిగ, నరేష్ మాదిగ, రాకేష్ మాదిగ, జోసెఫ్ మాదిగ, రంజిత్ మాదిగ, చంటి మాదిగ, బబ్లూ మాదిగ, ప్రశాంత్ మాదిగ, ప్రభాకర్ మాదిగ, గ్రామ పెద్దలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా క్రైమ్ సబ్ ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ సయీద్ ఉద్యోగ విరమణ కార్యక్రమం

– సన్మానించిన ఇన్‌స్పెక్టర్ హరికృష్ణారెడ్డి



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 01) : నార్సింగి పోలీసుస్టేషన్ పరిధిలో క్రైమ్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న మహమ్మద్ సయీద్ శుక్రవారంతో పదవీ విరమణ పొందారు. ఈ మేరకు ఇన్‌స్పెక్టర్ జీ.హరికృష్ణారెడ్డి, ఇతర సిబ్బంది పాల్గొని మహమ్మద్ సయీద్‌కు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సంద ర్భంగా ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ.. 43 ఏళ్ల పాటు నిర్విరామంగా విధులు నిర్వహించిన మహమ్మద్ సయీద్ ను నూతనంగా బాధ్యతలు స్వీకరించే వారు ఆదర్శంగా తీసుకోవాల న్నారు. తదుపరి జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు.




గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 01) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ జయంతిని పద్మశాలి కులస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేషన్ పద్మశాలి సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నాగారం యువకుడి కుటుంబానికి భారత్ మాత ఫౌండేషన్ రూ.20 లక్షల ఆర్థిక సాయం

కీసర,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 01): జనవరి 26న ట్యాంక్ బండ్‌లో మహా హారతి సందర్భంగా జరిగిన ప్రమాదంలో నాగారం వాసి సిలివేరి అజయ్ ప్రాణాలు కోల్పోయిన ఘటన అందరిని కలచివేసింది. ఈ విషాదం అతని కుటుంబాన్ని తీవ్రంగా ప్రభావితం చేసింది. భారత్ మాత ఫౌండేషన్ వారి కుటుంబానికి రూ.20 లక్షల ఆర్థిక సహాయం అందజేసింది. ఈ సహాయాన్ని పొందేందుకు నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి ఫౌండేషన్ ప్రతినిధులతో చర్చించి, అజయ్ కుటుంబ స్థితిగతులను వివరించారు. అతని కుటుంబం పేదరైత కుటుంబమని, కొడుకు మృతి చెందిన బాధలో ఉన్నారని తెలియజేశారు.ఫౌండేషన్ ప్రతినిధులు సానుకూలంగా స్పందించి జనవరి 31న అజయ్ కుటుంబానికి రూ.20 లక్షల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా రూరల్ బీజేపీ అధ్యక్షుడు పట్లోళ్ల విక్రం రెడ్డి, కుటుంబ సభ్యులు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

**సహాయం అందించిన ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు:**

భారత్ మాత ఫౌండేషన్ చేసిన ఈ సహాయానికి స్థానికులు, కుటుంబ సభ్యులు



కృతజ్ఞతలు తెలియజేశారు. అజయ్ కుటుంబానికి ఒకరికి ఉద్యోగ అవకాశాన్ని కల్పించాలని నాయకులు అభ్యర్థించారు. స్థానికంగా మరింత సహాయం అందించాల్సిన అవసరం ఉందని, ప్రభుత్వంతో పాటు ఇతర సేవా సంస్థలు కూడా ముందుకు రావాలని ప్రజలు కోరుతున్నారు.

ఈ కార్యక్రమంలో అజయ్ తల్లిదండ్రులు జానకిరాముడు, నాగలక్ష్మి, పెద్ద కుమారుడు అరవింద్, చిక్క దేవదాసు, అంశమ్మ, సుశీల, మాధవి, శ్రీశైలం, అశోక్, సంతోష్, మధు, నర్సింగ్ నేతలు పాల్గొన్నారు.

# సైక్లింగ్‌లో మేడ్చల్ జిల్లాకు జాతీయ గోల్డ్ మెడల్

- ఖేలో ఇండియా అకాడమీ విద్యార్థి సాయి చరణ్ యాదవ్ ఘనత
- అభినందించిన మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం



సాయి చరణ్‌యాదవ్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 01):జార్ఖండ్ లోని రాంచీలో నిర్వహించిన జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సైక్లింగ్ పోటీల్లో తెలంగాణకు గోల్డ్ మెడల్ దక్కింది. మేడ్చల్ జిల్లా నేరేడ్మె ట్ ఖేలో ఇండియా సైక్లింగ్ అకాడమీకి చెందిన జి. సాయి చరణ్ యాదవ్ (యూ-19) ఈ ప్రతిష్టాత్మక విజయం సాధించాడు.కలెక్టర్ మాట్లాడుతూ, సాయి చరణ్ గెలుపు మేడ్చల్ జిల్లాకు గర్వకారణమని, యువ క్రీడాకారులకు ఇది ప్రేరణగా నిలుస్తుందని పేర్కొన్నారు.ఈ ఘనతను పురస్కరించుకుని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం సాయి చరణ్‌ను అభినందించారు.

# మోగింది కళ్యాణ వీణ

- మోగిన పెళ్లి బాజా
- మొదలైన శుభ లగ్నాలు
- మాఘమాసంలో ముహూర్తాలు
- నెలపాటు వివాహాల సీజన్
- ఇప్పటికే బుక్ అయిన కల్యాణ మండపాలు
- వ్యాపార, వాణిజ్య సంస్థలకు పండగే...

**ప్రతి ఒక్కరి జీవితంలో పెళ్లి అనేది ఒక ముఖ్యమైన, మహోన్నతమైన ఘట్టం. ఇది ఇద్దరు వ్యక్తులు కలిసి జంటగా మారడమే కాదు.. జీవితంలో రెండు కుటుంబాలు కలిసి ఆనందంగా ప్రయాణించడం. ఇంత ముఖ్య విషయమైన పెళ్లికి హిందూ మతంలో చాలా విశిష్టత ఉంది. అందుకే జ్యోతిష్య శాస్త్రం ప్రకారం వివాహానికి మంచి ముహూర్తం చూసుకుంటారు. గ్రహాలు, నక్షత్రాలు, పంచాంగం ప్రకారం 2025లో వివాహానికి చాలా అనుకూలమైన తేదీలు ఉన్నాయి. ఈ తేదీలు వైవాహిక జీవితాన్ని విజయవంతం చేయడానికి మాత్రమే కాకుండా కొత్తగా పెళ్లయిన జంటల జీవితం పరస్పర ప్రేమ, ఆప్యాయతలతో ఆనందంగా సాగేలా చేస్తాయని వేద పండితులు చెబుతున్నారు.**

మేడ్చల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి1): సాధారణంగా వధూవరుల జాతకాలను పరిశీలించి వారిద్దరికీ అనుకూలమైన డేట్‌ని పెళ్లి ముహూర్తంగా నిర్ణయిస్తారు. అయితే అందరికీ అనుకూలంగా ఉండే కొన్ని పెళ్లి వేడుక తేదీలు ఇక్కడ ఉన్నాయి. ఈ తేదీల్లో వివాహం ఏ వ్యక్తికి అయినా శుభం కలుగజేస్తుందని పండితులు సూచిస్తున్నారు. అందరు ఎదురుచూస్తున్న పెళ్లిళ్ల సీజన్ రానే వచ్చేసింది. మాఘమాసం ఎప్పుడు వస్తుందో అంటూ వేచి ఉండేవారి ఎదురు చూపులు ఫలించేలామంచి ముహూర్తాలను తెచ్చేసింది. శుక్రవారం నుంచే మంచి ముహూర్తాలున్నాయని పండితులు చెబుతున్నారు.

**మాఘమాసం మంచి ముహూర్తం :**

పెళ్లికి చక్కటి ముహూర్త బలం ఉండే నెల ఏదీ అంటే ఎవరైనా ఠక్కున చెప్పేది మాఘమాసమే. ఈ మాసంలో ఉన్న బలమైన ముహూర్తాలు మరే మాసంలో ఉండవని పండితులు, పురోహితులు చెబుతున్నారు. అందుకే ఈ మాసానికి అందరూ అంతటి ప్రాధాన్యత ఇస్తారు. ఈ మాసంలో బలమైన ముహూర్తాలలో పెళ్లిళ్లు చేసుకుంటే దాంపత్య జీవితం నిండు నూరేళ్లతోపాటు సుఖసంతోషాలతో ఉంటారని పురోహితులు చెబుతున్నారు. ఈ నెల 31న మాఘమాసం ప్రారంభమై ఫిబ్రవరి 28తో ముగియనున్న ఈ



మాఘమాసంలో ఏకంగా 11 మంచి ముహూర్తాలు ఉన్నాయి. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా వేలాది జంటలు మూడుముళ్ల బంధంతో ఒక్కటి కానున్నాయి. వివాహ బంధంలోకి అడుగు పెట్టేందుకు యువతీ యువకులు సిద్ధమవు తుండగా, వివాహ వేడుకలకు కల్యాణ మండప యజమానులు, పురోహితులు, క్యాటరింగ్, పూల మండపాల వారు ఎవరి పనిలో వారు బిజీ అయ్యారు.

**కల్యాణ మండపాలకు డిమాండ్ :**

మేడ్చల్ పురపాలక సంఘంతో పాటు మండలంలోని ఆయా గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రైవేటు కల్యాణ మండపాలు దాదాపు బుక్కయ్యాయి. కల్యాణ మండపాలను అలంకరించే పనిలో సిబ్బందినిమగ్నమయ్యారు. పూలమండపాల అలంకరణలు వేలల్లో పలుకుతున్నాయి. క్యాటరింగ్, పురోహితులు, షామియానా, కారు ట్రావెల్స్, ఫొటో, వీడియోగ్రాఫర్ల వారి సేవలకు ధరలు కూడా పెంచేశారు.

**ఇదీ మాఘమాసం విశిష్టత :**

ఉత్తరాయన పుణ్యకాలంలో వచ్చే అత్యంత పవిత్రమైన మాసంలో పౌర్ణమినాడు చంద్రుడు ముఖ నక్షత్రంలో సంచరించడం వలన దీనిని మాఘమాసం అంటారు. మాఘం అంటే పాపాలను పోగొట్టేది అని అర్థం. కార్తీక స్నానానికి ఎంత ప్రాముఖ్యత ఉంటుందో మాఘస్నానానికి అంతే ప్రాముఖ్యత ఉంటుంది. ఎన్నో శుభకార్యాలకు అనువైనది. సూర్యారాధన ఎంతో ముఖ్యమైనదిగా చెబుతారు.

**పెళ్లిళ్లకు ముహూర్తాల తేదీలు :**

ఈ మాఘమాసంలో శుక్రవారంతో మొదలై, ఫిబ్రవరి నెల 2, 7, 8, 14, 15, 18, 20, 21, 22, 23 తేదీల వరకు మంచి ముహూర్తాలు ఉన్నాయని పురోహితులు చెబుతున్నారు. ఈ మాసంలో హడావుడిగా తేదీలు నిర్ణయించుకుని ఆయా రోజుల్లో పెళ్లిళ్లు చేయడం కష్టం అవుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# పరిగిలో కేటీఆర్‌కు ఘన స్వాగతం...

- భారీ ఏర్పాట్లు చేసిన బీఆరెస్ శ్రేణులు...



భారీ గజమలతో స్వగతం పలుకుతున్న బీఆర్ఎస్ శ్రేణులు.



కార్యకర్తలకు అభివాదం చేస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.

పరిగి.మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 01).

కులకచర్ల మండల పరిధిలోని దాస్య నాయక్ తండాలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాని కి వెళ్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్‌కు పరిగిలో ఘన స్వగతం పలికారు. కోర్టు చౌరస్తా నుండి ర్యాలీగా స్వాగతిస్తూ మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి నివాసం ముందు రోడ్డుపై భారీ గజ మాలతో సత్కరించి స్వగతం పలి కారు. రోడ్డుకు ఇరువైపులా పువ్వులు చల్లుతూ స్వగతం పలికారు. అందరికీ అభివాదం చేస్తూ నవ్వుతూ ఆప్యాయంగా అందరికీ కరచాలనం చేస్తూ సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి నివాస ంలో లంచ్ చేసిన అనంతరం దాస్యా నాయక్ తండాకు బయలుదేరారు.

# కీసర సిఐ వెంకటయ్యకు ఘన వీడ్కోలు



కీసర, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి, 01):కీసర పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ వెంకటయ్య బదిలీ కావడంతో, నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి ఆధ్వర్యంలో ఆయనకు ఘన సన్మానం నిర్వహించారు.ఈ సందర్భంగా చంద్రా రెడ్డి మాట్లాడుతూ, "పోలీస్ శాఖలో మీలాంటి సమర్థులైన అధికారులు చాలా అరుదు. ప్రజలకు మీ సేవలు మరువలేనివి" అని అభినందించారు.ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ బిజ్జా శ్రీనివాస్ గౌడ్, శిలా సాగారం నాగులు, నక్క కిషోర్ గౌడ్, రామక్కపేట రవీందర్ రెడ్డి, ఉప్పులోజి కృష్ణ చారి, ఓల్లాల శ్రీనివాస్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్నపై కీసర పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

కీసర,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి, 01): రెడ్డి కులస్తులపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ యూట్యూబర్, జర్నలిస్ట్, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతకాయల నవీన్‌పై కీసర పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు నమోదైంది.తీన్మార్ మల్లన్న ఇటీవల "రెడ్డిలు అసలు తెలంగాణ వాసులే కాదు" అంటూ చేసిన వ్యాఖ్యలు తీవ్ర విమర్శలకు దారితీశాయి. ఈ వ్యాఖ్యలపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ సతీష్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, తిరుపతిరెడ్డి, మామిడి జంగా రెడ్డి, సురేందర్ రెడ్డి, సూర్య శేఖర్ రెడ్డి, వినయ్ రెడ్డి అనే రెడ్డి సామాజికవర్గ నాయకులు కీసర సర్కిల్ ఇన్స్పెక్టర్ (సీఐ) కస్పరాజు శ్రీనివాస్ కు ఫిర్యాదు లేఖ అందజేశారు."తీన్మార్ మల్లన్నకు 'రెడ్డి' అనే పదానికి నిజమైన అర్థం అతి త్వరలోనే తెలుస్తుంది" అని ఫిర్యాదు చేసిన రెడ్డి కులస్తులు తెలిపారు.సీఐ



కస్పరాజు శ్రీనివాస్ ఫిర్యాదు స్వీకరించినట్లు తెలిపారు. కేసును దర్యాప్తులోకి తీసుకుని, తగిన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.